# దేవుని రాజ్య శిష్యరిక కార్యక్రమ అభ్యాస పుస్తకం

సంపుటి 1



*దేవుని రాజ్య శిష్యరిక కార్యక్రమం* దేవుని మహిమను గూర్చి అధిక జ్ఞానాన్ని పొందటానికి, ఆయన మహా ప్రేమను తెలిసికొని, ఆనుభవాన్ని గడించడానికి, ఆయన రూపాంతరం చెందించే శక్తిలో నివసించడానికి మరియు ఆయన సంపూర్ణతతో నింపబడటానికి అవకాశాన్ని కలిగించే ఒక అన్వేషణాయాత్ర. తత్ఫలితంగా, ఇతరులు దేవున్ని, ఆయన రాజ్యాన్ని తెలిసికొని, అనుభవించుటకు శక్తిమంతుల్ని చేయడానికి మీరు శక్తిమంతులవ్వండి.

రచనాస్వామ్యహక్కు మరియు రాయితీ ఉచిత 2016. మరిన్ని ఉచిత వనరులకై www. jesuslovestheworld.info ను సందర్శించండి లేక info@jesuslovestheworld.info కు ఈమెయిల్ చేయండి.

మనం దేవున్ని తెలిసికొని, ఆయనలో జీవించే అనుభవాన్ని పొందినప్పుడు, దేవుడు యేసులో వెల్లడిచేసిన ప్రేమ పరిపక్వమౌతుంది. జీసస్ లవ్స్ ద వర్ల్డ్ సంస్థ ఉండేది, దేవుని రాజ్యాన్ని గురించి ఉపదేశించి, బోధించి, తర్ఫీదు చేయడానికినీ, తద్వారా, యిచ్ఛయించేవారందరు, దేవుని సత్యంలో స్థిరపరచబడి, ఆయన ప్రేమలో వేరుబారి, ఆయన సంపూర్ణతతో నింపబడాలనీ.

# విషయ సూచిక


పరిచయం ........................................................... 2

1: కనబడనివాటిని చూడటం .......................................... 3

2: ఆయనను ఎరుగుటకు ............................................... 4

3: తనను వ్యక్తిగతమైనవాడుగా చేసుకోవటం ..................... 7

4: ఇప్పుడే అనుకూల సమయం .................................... 10

5: ఎందుకనగా దేవుడు ఎంతో ప్రేమిస్తాడు ........................ 13

6: తండ్రి ప్రేమ ............................................................. 15

7: కుమారుని ప్రేమ ....................................................... 18

8: పరిశుద్ధాత్ముని ప్రేమ ................................................ 20

9: నేను ఉన్న రీతిగానే అంగీకరించటం .......................... 22

10: పోలిక - ఆత్మద్వారా పుట్టటం .................................... 24

11: మిక్కిలి ప్రియమైనవారిలోనికి అంగీకరించటం ............... 28

12: సంబంధాలు .......................................................... 31

13: ఇతరులను వారు ఉన్నట్టుగానే అంగీకరించటం ............ 34

14: సంబంధాలు - సమానత్వం .................................... 37

15: సంబంధాలు - శిష్యరికం ........................................ 40

16: సంబంధాలు - దేవుని రాజ్యం .................................... 42

ప్రార్థన ........................................................................ 44

10 గింజల అభ్యాస తావు ............................................... 45

# పరిచయం

*దేవుడు ప్రేమచేత సమస్తాన్ని తనతో సమాధాన పరచుకోటానికి, పునరుద్ధరించి, నూతనరచుకోటానికి సకల కార్యాలను చేస్తాడు. ఆయన సంబంధాన్ని ఆశించేవాడు, ఆయన సన్నిహితుడు, ఆయన వ్యక్తిగతమైనవాడు.*

ఈ సభలద్వారా ప్రతి ఒక్కరు అత్యధికంగా మేలులు పొందాలంటే మిమ్మల్ని ఇలా చేయమని నేను కోరుతున్నా:

- దేవుని నుండి వినాలని ఆశించండి
- ప్రశ్నలు అడగండి
- మీ ఆలోచనలను పంచుకొంటూ, చర్చించండి
- మీ జవాబులను ఈ అభ్యాస పుస్తకంలో రాయండి
- అన్నిటికంటె ముఖ్యంగా, ప్రయాణంలో ఆనందించండి

## దేవుని ప్రణాళిక

ఒక్కనియందు పరలోకంలో, భూమిమీద ఉన్న వాటినన్నిటిని, క్రీస్తు యేసునందు ఆయన అధికారం, పరిపాలన కింద ఒకటిగా సమకూర్చాలనేది అనాది కాలమునకు ముందే నిర్ణయించబడిన దేవుని రక్షణ ప్రణాళిక. దేవుడు క్రీస్తు యేసునందు ప్రపంచానికి నెమ్మదిని, సమాధానాన్ని మరల అనుగ్రహిస్తాడు. ఆయనలో, మనం ఆయనతో ఏకమై యున్నాం.

**ఎఫెసీయులకు 1:9-10** *ఆయన తాను క్రీస్తు ద్వారా ఆనందముతో చెయ్యదలచిన మర్మాన్ని తన యిచ్ఛానుసారం మనకు తెలియచేసాడు. సరియైన సమయం రాగానే తాను పూర్తి చేయదలచినదాన్ని పూర్తి చేస్తాడు. సృష్టినంతటిని, అంటే భూలోకాన్ని, పరలోకాన్ని ఒకటిగా చేసి దానికి క్రీస్తును అధిపతిగా నియమిస్తాడు.* (ERV)

## శిష్యులను చేయుటకు

యేసు తన అనుచరులకు (శిష్యులకు), వారు తమ జీవితయాత్రలో పయనిస్తుండగా, తన ఆత్మద్వారా 'అనుచరులుగా (శిష్యులుగా) చేయాలని' తన అధికారాన్ని వారికి యిచ్చాడు.

**మత్తయి 28:18-20** *అప్పుడు యేసు వాళ్ళ దగ్గరకు వచ్చి, "పరలోకంలో, భూమ్మీదా ఉన్న అధికారమంతా దేవుడు నాకిచ్చాడు. అందువల్ల అన్ని దేశాలకు వెళ్ళి, వాళ్ళను శిష్యులుగా చెయ్యండి. తండ్రి పేరిట, కుమారుని పేరిట, పవిత్రాత్మ పేరిట వాళ్ళకు బాప్తిస్మము యివ్వండి. నేను మీకాజ్ఞాపించిన వన్నీ వాళ్ళను ఆచరించమని బోధించండి. నేను అన్ని వేళలా ఈ యుగాంతం దాకా మీ వెంట ఉంటాను" అని అన్నాడు.* (ERV)

దేవున్ని మరియు ఆయనకు మీ పట్ల గల ప్రేమను తెలుసుకోవటం ద్వారా, ఆయన ఎవరో, ఆయన ఏమి చేశాడో, ఆయన ఏమి చేస్తాడో తెలుసుకోవటం ద్వారా శిష్యరికం మొదలౌతుంది. ఆయనతో ఆయన వాక్యంలో, ఆయన సన్నిధిలో, ఆరాధనలో, ప్రార్థనలో, ఇతర విశ్వాసులతో సహవాసంలో సమయాన్ని గడపటం మనం దేవున్ని తెలుసుకోడానికి సహాయపడుతుంది.

మనం ఈ శిష్యరికపు కార్యక్రమంలో పయనిస్తుండగా, ఆయన ఆత్మద్వారా మీరు ప్రభువు మహిమను, మీ యెడల ఆయనకు గల మహా ప్రేమను గురించి మరి ఎక్కువ జ్ఞానాన్ని పొంది, దేవుని సకల సంపూర్ణతతో నింపబడాలని, తద్వారా లోకం ఆయనను తెలుసుకోవాలని యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను. ఆమేన్

# సభ 1: కనబడనివాటిని చూడటం

*సృష్టికర్తయైన దేవుడు సంబంధాన్ని ఆశించేవాడు. ఆయన వాక్యం వ్యక్తిగతం.*

*ఆయన సన్నిధి సన్నిహితం. ఆయన సృష్టి సాక్ష్యం.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

దేవుడు మనకు తనను ప్రత్యక్షపరచుకోవాలని కోరుతున్నాడని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## సమూహ చర్చ

దేవుడు మనకు తనను ప్రత్యక్షపరచుకొనే వివిధ రీతులను చర్చించండి. జవాబులను రాయండి.

**కీర్తనలు 19:1-6; రోమా 1:20; హోషేయ 12:10** మరియు **ఆదికాండం 31:11** చదవండి

---

**ద్వితీయోపదేశకాండం 4:35-39**; **ఆదికాండం15:1**; **2 రాజులు 5:1**, **14-15** మరియు **యోహాను 9:1-7** చదవండి

---

**లూకా 24:27; యోహాను 20:31** మరియు **కీర్తనలు 33:6-9** చదవండి

---

**యోహాను 1:14-18, 14:6-7** మరియు **హెబ్రీయులకు 1:1-4** చదవండి

---

**యోహాను 16:13-15** మరియు **1 యోహాను 5:6** చదవండి

---

## సాక్ష్యమివ్వు

దేవుడు తనను మీకు **ఎలా** ప్రత్యక్షపరచుకున్నాడు?

---

---

---

---

## ముగింపు కృతజ్ఞతా ప్రార్థన

దేవుడు మనకు తనను ప్రత్యక్షపరచుకోవాలని కోరుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపండి.

# సభ 2: ఆయనను ఎరుగుటకు

*సృష్టికర్తయైన దేవుడు సమయం, స్థలంలాంటి పరిమాణాలకు అతీతుడైనప్పటికి,*
*మనకు గల సమయంలోను, స్థలంలోను తనను వ్యక్తిగతమైనవాడిగా చేసుకుంటాడు.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

దేవుని గొప్పతనాన్ని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## పరిచయం

దేవుడు మనకు తనను ప్రత్యక్షపరచుకొనే వివిధ రీతులనుగూర్చి మొదటి సభలో మనం నేర్చుకున్నాం. బైబిలును - మనకైన దేవుని స్వంత ప్రేమ లేఖను మనం చదివి, పరిశోధించినప్పుడు - ఆయన గురించి మనము చాలా నేర్చుకుంటాం. *'ప్రారంభంలో, దేవుడు...సృష్టించాడు'* అనే మొదటి మాటలు కూడ ప్రారంభం ఎప్పుడు, ఎలా ఉండినా, దేవుడు అక్కడ ఉన్నాడు, మరియు ఆయన సృష్టించాడు అని మనకు వెల్లడి చేస్తున్నాయి. దేవున్ని మరి ఎక్కువగా తెలుసుకోడానికి బైబిలులో దేవుడు రాసి ఉంచిన మూడు దర్శనాలను మనం పరిశీలిద్దాం.

## బైబిలు పఠనం - దేవుని దర్శనాలు - యెహెజ్కేలు

దేవుడు తనను తన భక్తుని అవసరాన్నిబట్టి తనను ప్రత్యక్షపరచుకుంటాడు. యెహెజ్కేలుకు కలిగిన దైవ దర్శనాన్ని గురించి మనం పరిశీలనగా చదువుకుందాం.

## దర్శన సందర్భం

యెహెజ్కేలు, దేవుని ప్రవక్త మరియు యాజకుడు. యెహెజ్కేలు, ప్రాచీన ఇశ్రాయేలుదేశపు పండ్రెండు గోత్రాల్లోని రెండు గోత్రాలవారితో పాటు పరాయి దేశంలో చెరపట్టబడి ఉన్నాడు **(యెహెజ్కేలు 1:1)**. వారు తమ స్వంత ఆరాధనా స్థలమైన యెరూషలేం పట్టణానికి చాలా దూరంలో ఉన్నారు. వారు పరాయి దేవుళ్ళను ఆరాధిస్తున్న తిరుగుబాటుదారులై ఉన్నారు. కనుక దేవుడు తన ప్రవక్త, యాజకుడైన యెహెజ్కేలుకు దర్శన రీతిగా ఒక మాటల చిత్రాన్ని పంపిస్తాడు **(యెహెజ్కేలు 1:3)**.

**యెహెజ్కేలు 1:15-21** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని ఒకసారి కంటె ఎక్కువమార్లు చదవడం కొనసాగించండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంలో ఏ ఐదు విషయాలు పేర్కోబడ్డాయో చర్చించండి. జవాబులను రాయండి.

**15వ వచనం** ____________________

**16-17 వచనాలు** ____________________

**18వ వచనం** ____________________

**19వ వచనం** ____________________

**29వ వచనం** ____________________

వాక్యభాగానికి పెడర్థం రాకుండ సహాయపడడానికి వాక్యభాగంనుండి ఈ కింది ప్రశ్నలను అడగండి:

ఈ వాక్యభాగంలోని వ్యక్తులు **ఎవరు**? **యెహెజ్కేలు 1:1-3** చదవండి

---

**ఎవరు** మాట్లాడుతున్నారు?

---

అతను **ఎవరితో** మాట్లాడుతున్నాడు? **యెహెజ్కేలు 1:28-2:5** చదవండి

---

ఈ వ్యక్తులు ఒకరితో ఒకరు పరస్పరం **ఎలా** సంభాషించుకుంటారు?

---

---

ఈ ప్రదర్శన **ఎక్కడ** జరిగింది?

---

ఈ ప్రదర్శన **ఎప్పుడు** జరిగింది - యేసు రక్త మాంసధారుడై, సిలువమీద చనిపోయి, చనిపోయినవారిలోనుండి లేచి, పైకి ఆరోహణమవటానికి ముందా లేక తరువాతనా?

---

---

---

చక్రాలు **దేనిని** సూచిస్తాయి?

---

---

తూర్పుదేశాల సంస్కృతిలో, చక్రం, సమయానికి ఆదిగాని, అంతంగాని లేదనే జీవిత గమనాన్ని లేదా జీవిత చక్రాన్ని సూచిస్తుంది.

యెహెజ్కేలుకు కలిగిన దైవ దర్శన సందర్భంగా, కదులుతున్న చక్రాలు దేవున్ని గురించి ఏమి సూచించవచ్చు?

---

---

---

---

---

ఈ వాక్య భాగం **ఎందుకు** రాయబడింది? **యెహెజ్కేలు 11:16-25** చదవండి.

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి?

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

## ముగింపు కృతజ్ఞతా ప్రార్థన

దేవుడు మనకు తనను ప్రత్యక్షపరచుకోవాలని కోరుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపండి.

# సభ 3: తనను వ్యక్తిగతమైనవాడుగా చేసుకోవటం

*దేవుడు సంబంధాన్ని ఆశించేవాడు. ఆయన సమాచారం వ్యక్తిగతం.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

మన అవసరతనుబట్టి మనలను చేరుకొని, మనకు తనను ప్రత్యక్షపరచుకోవాలని దేవుడు కోరుతున్నాడని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం - దేవుని దర్శనాలు - యాకోబు

మనం నేర్చుకున్న విధంగా దేవుడు వివిధ రీతులుగా సమాచారాన్ని అందించటంద్వారా తనను ప్రత్యక్షపరచుకుంటాడు. దేవుడు తనను ప్రత్యక్షపరచుకొనేవారి అవసరాన్నిబట్టి వారికి తనను ప్రత్యక్షపరచుకుంటాడు. యాకోబుకు కలిగిన దైవ దర్శనాన్ని గురించి మనం పరిశీలనగా చదువుకుందాం.

## దర్శన సందర్భం

ప్రాచీన ఇశ్రాయేలు దేశపు పండ్రెండు గోత్రాలకు తండ్రియైన యాకోబు, ఇస్సాకు-రిబ్కాల కుమారుడు. ఇస్సాకు, అబ్రాహాము-శారాల కుమారుడు. అబ్రాహాము, ఇస్సాకు ఇరువురు కూడా దేవుని యొద్దనుండి ఒక వ్యక్తిగతమైన వాగ్దానాన్ని పొందారు. తన అన్న జ్యేష్ఠ కుమారుని ఆశీర్వాదం పొందకుండ యాకోబు మోసం చేశాడు. దానికి ఫలితంగా, యాకోబు తల్లి రిబ్కా అతను తన అన్న కోపంనుండి పారిపోవాలని యాకోబుకు చెబుతుంది. యాకోబుకు పెళ్ళాడే వయసు కూడా రావడంతో ఇస్సాకు యాకోబును పెళ్లికూతురును వెదుక్కోడానికి రాహేలు కుటుంబపు గోత్రీకుల యొద్దకు పంపిస్తాడు.

**ఆదికాండం 28:10-22** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంలో మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

వాక్యభాగానికి పెడర్థం రాకుండ సహాయపడడానికి వాక్యభాగంనుండి ఈ కింది ప్రశ్నలను అడగండి:

ఈ వాక్యభాగంలోని వ్యక్తులు **ఎవరు**?

---

**ఎవరు** మాట్లాడుతున్నారు?

---

ఆ వ్యక్తి **ఎవరితో** మాట్లాడుతున్నాడు?

---

ఈ వ్యక్తులు ఒకరితో ఒకరు పరస్పరం **ఎలా** సంభాషించుకుంటారు?

---

దేవుడు యాకోబుకు తనను **ఎలా** పరిచయం చేసుకుంటాడు? **13వ వచనం** చదవండి

---

దేవుడు తనను పరిచయం చేసుకొన్న విధానం, తనకు యాకోబుతో గల సంబంధాన్ని గురించి మనకు **ఏమి** చెబుతోంది?

---

---

**15వ వచనంలో** దేవుడు యాకోబుకు **ఏమని** ప్రమాణం చేశాడు?

---

---

ఈ ప్రదర్శన **ఎక్కడ** జరిగింది? **19వ వచనం** చదవండి

---

నిచ్చెన **ఎక్కడ** వేయబడి, **ఎక్కడి** దాకా వెళ్లింది? **13వ వచనం** చదవండి

---

నిచ్చెన **దేనిని** సూచిస్తుంది?

నిచ్చెన దేవునికి ప్రజలతో గల సంబంధానికి సాదృశ్యం. దేవుడు పరలోకంనుండి భూలోకానికి చేరుకొని, తనను మనయొద్దకు తెచ్చాడు. అతను నివసిస్తున్న భూలోకంనుండి దేవుడు నివసించే పరలోకం వైపు చూస్తుండగా దేవుడు ఒక దర్శనాన్ని, తనను గూర్చిన ఒక స్వయం అనుభవాన్ని యాకోబుకు కలిగించాడు.

ఈ ప్రదర్శన **ఎప్పుడు** జరిగింది - యేసు రక్త మాంసధారుడై, సిలువమీద చనిపోయి, చనిపోయినవారిలోనుండి లేచి, పైకి ఆరోహణమవటానికి ముందా లేక తరువాతనా?

---

ఈ వాక్యభాగం **ఎందుకు** రాయబడింది?

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి?

**యోహాను 1:51లో** యేసు తన శిష్యులకు వారు పరలోకం తెరవబడడం, దేవదూతలు మనుష్యకుమారుని (తన) పైగా ఎక్కడం, దిగడం చూస్తారనే విషయాన్ని చూచాయగా తెలుపుతాడు. యేసు క్రీస్తు జననం, మరణం, పునరుత్థానం, ఆరోహణ సమయాల్లో పరలోకం తెరువబడింది. ఈనాడు యేసు క్రీస్తుద్వారా, ఆయన ఆత్మ వలన, దేవున్ని మనం స్వయంగా ఎరుగగలం. దేవుని యొద్దకు మనకు తిన్నగా ప్రవేశం ఉంది. మన పరిస్థితులు ఏవైనప్పటికీ, దేవుడు కనిపెడుతూ ఉన్నాడు.

ఈ వాక్యభాగంనుండి దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

## ముగింపు కృతజ్ఞతా ప్రార్థన

దేవుడు మనకు తనను ప్రత్యక్షపరచుకోవాలని కోరుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపండి.

# సభ 4: ఇప్పుడే అనుకూల సమయం

*ఇదిగో, అగ్ని వంటి కన్ను లుగలవాడు! అతన్ని చేర్చుకొనేవారు ప్రేమ, వెలుగు, జీవం చూస్తారు. అతన్ని నిరాకరించేవారు నాశనం, చీకటి, మరణాన్ని చూస్తారు.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

## ఆరాధన

యేసే పరలోకానికి మార్గం అని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం - దేవుని దర్శనాలు - యోహాను

మనం నేర్చుకున్న విధంగా దేవుడు వివిధ రీతులుగా సమాచారాన్ని అందించటంద్వారా తనను ప్రత్యక్షపరచుకుంటాడు. దేవుడు తనను ప్రత్యక్షపరచుకొనేవారి అవసరాన్ని బట్టి వారికి తనను ప్రత్యక్షపరచుకుంటాడు. యోహానుకు కలిగిన దైవ దర్శనాన్ని గురించి మనం పరిశీలనగా చదువుకుందాం.

## దర్శన సందర్భం

యోహాను తన విశ్వాసాన్ని బట్టి ద్వీపాంతరవాసుడు గావించబడ్డాడు. సంఘం హింసకు గురైంది. దయాదాక్షిణ్యాలు బొత్తిగాలేని...రోమనుల శక్తివంతమైన మానవ సామ్రాజ్యం అధికారంలో ఉంది. హింస, ఏకాంతవాస పరిస్థితిలో, యోహానుకు దేవుని పూర్ణ ఘనత, ప్రేమ, శక్తితో కూడిన ప్రత్యక్షత కలిగింది. దేవుడు సింహాసనాసీనుడై ఉండెను, ఉన్నాడు, రానున్నాడు మరియు ఆయన శక్తి, మొత్తం అన్ని యుగాల కాలాల దుష్టశక్తులన్నిటికంటె, మానవ రాజ్యాలన్నిటికంటె గొప్పది. యోహాను మరియు విశ్వాసులందరు దుష్టత్వానికి అంతం రాబోతోందనే అభయాన్ని కలిగిఉండవచ్చు. యేసు దాన్ని ఓడించాడు. దుష్టత్వం అరువు తెచ్చుకున్న కాలంలో ఉంది. దుష్టత్వం ఇక లేకపోయేలోపు తన దగ్గరకు ఇష్టపూర్వకంగా వచ్చేవారందరి కొరకు దేవుడు ఎదురుచూస్తున్నాడు.

యేసు ప్రత్యక్షతలోని చిన్న భాగాన్ని, జరిగే విషయాలను మనం చూద్దాం.

**ప్రకటన 4:1-11** చదవండి

---

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంలో పేర్కొనబడిన విషయాలను వచనం వెంబడి వచనంగా చర్చించండి. జవాబులను రాయండి.

**1వ వచనం** ____________________

**2వ వచనం** ____________________

**3వ వచనం** ____________________

**4వ వచనం** ____________________

**5వ వచనం** ____________________

**6వ వచనం** ____________________

**7వ వచనం** ____________________

---

రాత్రి, పగలు ఆ నాలుగు జీవులు **ఏమని** చెబుతాయి? **8వ వచనం** చదవండి

సింహాసనం మీద ఆసీనుడైయున్నవానిని ఆ నాలుగు జీవులు ఆరాధిస్తున్నప్పుడు ఆ ఇరవై నాలుగుమంది పెద్దలు **ఏమి** చేస్తారు? **9-10 వచనాలు** చదవండి

ఇరవై నాలుగుమంది పెద్దలు తాము సింహాసనం మీద ఆసీనుడైయున్నవానిని ఆరాధిస్తుండగా **ఏమని** చెబుతారు? **11వ వచనం** చదవండి

పరలోకానికి తలుపు తెరువబడుట: యోహాను చూస్తున్న తలుపు - మనలను శుభ్రంగా కడిగిన యేసు నిష్కళంక రక్తబలికి సాదృశ్యంగా ఉంది. తానేయైన యేసు రక్తబలిని మనం స్వీకరించినప్పుడు, మనం కూడా మనలో దేవుని ఆత్మను, మనమీద, మన చుట్టు ఆయన సన్నిధిని కలిగియుంటాం.

దేవుడైన యేసు రక్త మాంసధారుడై, మనలో ఒకడై, తన ప్రాణాన్ని బలిచేసి, తిరిగి లేచి, పైకి తండ్రియైన దేవుని కుడిపార్శ్వానికి ఆరోహణుడైనందువలన, ఆయన ఆత్మద్వారా దేవుని సింహాసనాస్థలానికి మనం ప్రవేశం కలిగియున్నాం.

ప్రస్తుతం, దుష్టుడు పాడుచేసిన ఈ లోకంలో, ఆత్మయందు, ఎడతెగని సమావేశం, సహవాసం, ఆలోచన, సంబంధం, ప్రేమ, ప్రత్యక్షతలకు దేవుని సింహాసనాస్థలానికి మనం ప్రవేశం కలిగియున్నాం.

రాబోయే కాలంలో, పునరుత్థానమైన మన నిష్కళంక దేహాలతో మనం దేవుని సింహాసనాస్థలానికి ప్రవేశం కలిగియుంటాం. అక్కడ ఆయనను మనం ముఖాముఖిగా చూస్తాం. ఇక అక్కడ కన్నీళ్లు ఉండవు, ఇక బాధ ఉండదు, ఇక వయసు మీరడముండదు, ఇక అనారోగ్యముండదు. కాలం సంపూర్ణమైనప్పుడు అన్నీ కూడ సంపూర్ణమైనవిగా చేయబడతాయి.

వాక్యభాగానికి పెడర్థం రాకుండ సహాయపడడానికి వాక్యభాగంనుండి ఈ కింది ప్రశ్నలను అడగండి:

ఈ వాక్యభాగంలోని వ్యక్తులు **ఎవరు**?

**ఎవరు** మాట్లాడుతున్నారు?

వారు **ఎవరితో** మాట్లాడుతున్నారు? **ప్రకటన 4:1** చదవండి

ఆ స్వరం **ఎవరితో** మాట్లాడుతూ ఉంది? **ప్రకటన 4:1** చదవండి

ఆ నాలుగు జీవులు **ఎవరితో** మాట్లాడుతూ ఉన్నాయి? **ప్రకటన 4:8** చదవండి

**ప్రకటన 4:11** చదవండి

ఆ ఇరవై నాలుగు మంది పెద్దలు **ఎవరితో** మాట్లాడుతూ ఉన్నారు?

ఈ వ్యక్తులు ఒకరితో ఒకరు పరస్పరం **ఎలా** సంభాషించుకుంటారు?

ఈ ప్రదర్శన **ఎక్కడ** జరిగింది? **ప్రకటన 1:9**; **4:1** చదవండి

ఈ ప్రదర్శన **ఎప్పుడు** జరిగింది - యేసు రక్త మాంసధారుడై, సిలువమీద చనిపోయి, చనిపోయినవారిలోనుండి లేచి, పైకి ఆరోహణమవటానికి ముందా లేక తరువాతనా? **ప్రకటన 1:17-18** చదవండి

ఇది **ఎందుకు** రాయబడింది?

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి?

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

## సాక్ష్యమివ్వు

దైవ దర్శనం సభలనుండి దేవుడు **దేన్ని** గురించి మీతో మాట్లాడుతూ ఉండెను?

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

# సభ 5: ఎందుకనగా దేవుడు ఎంతో ప్రేమిస్తాడు

*జ్ఞానమనగా శక్తి. ఆయన ప్రేమయొక్క శక్తిని తెలుసుకొనడం.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

దేవుని ప్రేమను తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం - దేవుని ప్రేమ

మనం నేర్చుకున్న విధంగా దేవుడు ఉండెను, ఉన్నాడు, రానున్నాడు, ఆయన సంబంధాన్ని ఆశించే దేవుడు. దేవుడు ప్రేమచేత సమస్తాన్ని చేస్తాడు, ఎందుకంటే దేవుడు అంతగా ప్రేమిస్తాడు గనుక. ఈ దైవ ప్రేమ మన స్వంత జ్ఞానానికి అందని ప్రేమ. మనం దేవుని ప్రేమను గురించిన కొన్ని విధానాలను ఆయన కథ, ఆయన నిజమైన ప్రేమ కథ అయిన బైబిలునుండి పరిశీలనగా చదువుకుందాం.

**1 కొరింథీయులకు 13:1-8** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంలో పేర్కొనబడిన దేవుని ప్రేమను గురించిన విధానాలు ఏవో వచనం వెంబడి వచనంగా చర్చించండి. జవాబులను రాయండి.

**4వ వచనం** ______________________________

**5వ వచనం** ______________________________

**6వ వచనం** ______________________________

**7వ వచనం** ______________________________

**8వ వచనం** ______________________________

ఈ ప్రేమకు మూలం **ఎవరు**? **1 యోహాను 4:7-10** చదవండి

______________________________

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంలో దేవుని ప్రేమ మనకు ఎలా ప్రత్యక్షపరచబడిందో చర్చించండి. జవాబులను రాయండి.

______________________________

______________________________

వాక్యభాగానికి పెడర్థం రాకుండ సహాయపడడానికి వాక్యభాగంనుండి ఈ కింది ప్రశ్నలను అడగండి:

ఈ వాక్యభాగంలోని వ్యక్తులు **ఎవరు**? **1 యోహాను 4:7-10** చదవండి

______________________________

**ఎవరు** మాట్లాడుతున్నారు?

ఈ వ్యక్తి **ఎవరితో** మాట్లాడుతున్నాడు?

ఈ వ్యక్తులు ఒకరితో ఒకరు పరస్పరం **ఎలా** సంభాషించుకుంటారు?

ఈ ప్రదర్శన **ఎప్పుడు** జరిగింది - యేసు రక్త మాంసధారుడై, సిలువమీద చనిపోయి, చనిపోయినవారిలోనుండి లేచి, పైకి ఆరోహణమవటానికి ముందా లేక తరువాతనా?

ఇది **ఎందుకు** రాయబడింది? **1 యోహాను 1:1-4** చదవండి

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి?

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

## సాక్ష్యమివ్వు

దేవుని ప్రేమ మీ పట్ల అంతం లేనిది అని తెలుసుకోవడం మీకు **ఎలాంటి** అర్థాన్నిస్తుంది?

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

# సభ 6: తండ్రి ప్రేమ

*యేసులో దైవత్వంలోని సర్వ సంపూర్ణత నివసించాలనీ, ఆయనద్వారా,*
*అన్నిటినీ తనతో సమాధానపరచుకోవాలనీ తండ్రికి ఇష్టమైంది.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

దేవుని ప్రేమను తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం

దేవుడు తనతో సంపూర్ణ సంబంధం గలవాడై యుండెను, ఉన్నాడు, రానున్నాడు. తండ్రి, కుమారుడైన యేసు, మరియు పరిశుద్ధాత్ముడు ముగ్గురు ఒక్కరే అయి, సంపూర్ణ ఏకత్వమై యున్నారు. ఒక్కడే దేవుడు. మనం తండ్రి ప్రేమను ఆయన కథ, ఆయన నిజమైన ప్రేమ కథ అయిన బైబిలునుండి పరిశీలనగా చదువుకుందాం.

తండ్రి ప్రేమ ఎంత గొప్పదంటే, ఆయన తన కుమారునికి అన్నిటిని ఇస్తాడు.

**కొలొస్సయులకు 1:19-20** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి తండ్రి ప్రేమను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

________________________________________

________________________________________

________________________________________

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

________________________________________

________________________________________

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి? **కొలొస్సయులకు 1:21-22** చదవండి

________________________________________

________________________________________

**యోహాను 3:16-17** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి తండ్రి ప్రేమను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి? **యోహాను 3:18** చదవండి

**యోహాను 3:35** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి తండ్రి ప్రేమను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి? **యోహాను 3:36** చదవండి

**1 యోహాను 3:1** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి తండ్రి ప్రేమను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి?

---

**కొలొస్సయులకు 1:12-14** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి తండ్రి ప్రేమను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

---

---

---

---

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

---

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి?

---

---

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

---

## సాక్ష్యమివ్వు

తండ్రి మిమ్మల్ని ఎంతగా ప్రేమిస్తున్నాడో తెలుసుకోవడం మీకు **ఎలాంటి** అర్థాన్నిస్తుంది?

---

---

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

---

---

# సభ 7: కుమారుని ప్రేమ

*మనం ఆయనతో ప్రేమయందు సంబంధం కలిగి ఉండగలగడానికి దేవుడు ప్రేమయందు తనను స్వంతవానిగా చేసుకున్నాడు.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

యేసుని రక్తమాంసాల బలియాగాన్ని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం

దేవుడు తనతో సంపూర్ణ సంబంధం గలవాడై ఉండెను, ఉన్నాడు, రానున్నాడు. తండ్రి, కుమారుడైన యేసు, మరియు పరిశుద్ధాత్ముడు ముగ్గురు ఒక్కరే అయి, సంపూర్ణ ఏకత్వమై ఉన్నారు. ఒక్కడే దేవుడు. మనం దేవుని కుమారుడైన యేసు ప్రేమ సంబంధాన్ని గురించి పరిశీలనగా చదువుకుందాం.

యేసు ప్రేమ ఎంత గొప్పదంటే, ఆయన మన కొరకు రక్తమాంసాల బలియాగం అవ్వటానికి సమస్తాన్ని వదులుకున్నాడు. అయినప్పటికీ, ఆయన ప్రేమను మరి ఎక్కువగా ప్రతి దినం స్వయంగా తెలుసుకోవడం పరిపూర్ణ జీవితాన్ని, ప్రేమను, సత్యాన్ని, దేవుడే అయి ఉన్న దేవుని శక్తిని దేవునినుండి పొందుకోడానికి సహాయపడుతుంది.

**యోహాను 10:14-18** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి యేసు ప్రేమను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

## సాక్ష్యమివ్వు

యేసు మీ మంచి కాపరి అని తెలుసుకోవడం మీకు **ఎలాంటి** అర్థాన్నిస్తుంది?

**కీర్తనలు 23** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

మంచి గొర్రెల కాపరియైన యేసు మీ కొరకు ఏమి చేస్తున్నాడో చర్చించండి. జవాబులను రాయండి.

ఈనాడూ పై వాక్యభాగంలోని కొన్ని విషయాలవలె ఉన్నవి **ఏవి**?

ఈనాడు మనము దీన్ని **ఎలా** అన్వయించుకోవాలి?

ఈ వాక్యభాగంనుండి దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

యేసులో దేవునికి గల ఈ ప్రేమ **ఎంత** బలమైంది? **రోమీయులకు 8:38-39** చదవండి

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

# సభ 8: పరిశుద్ధాత్ముని ప్రేమ

*ఆత్మయు, పెండ్లి కుమార్తెయు 'రమ్ము!' అని చెప్పుచున్నారు. వినువారందరును రమ్ము అని చెప్పనిమ్ము. దప్పిగొన్న వారందరిని రానిమ్ము. జీవజలాన్ని కోరేవారందరిని ఉచితంగా తీసికోనిమ్ము.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

## ఆరాధన

దేవుని ప్రేమను తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం

దేవుడు తనతో సంపూర్ణ సంబంధం గలవాడై ఉండెను, ఉన్నాడు, రానున్నాడు. తండ్రి, కుమారుడైన యేసు, మరియు పరిశుద్ధాత్ముడు ముగ్గురు ఒక్కరే అయి, సంపూర్ణ ఏకత్వమై ఉన్నారు. ఒక్కడే దేవుడు. మనం పరిశుద్ధాత్ముని ప్రేమ సంబంధాన్ని గురించి పరిశీలనగా చదువుకుందాం.

తండ్రి ప్రేమ ఎంత గొప్పదంటే, అది మన జ్ఞానానికి అందనిది. పరిశుద్ధాత్ముని ప్రేమ ఎప్పుడేగాని తన కొరకైంది కాదు. బదులుగా ఆయన ప్రత్యక్షపరుస్తాడు, రూఢిపరుస్తాడు, మార్పు చెందిస్తాడు, మనలోనే నివసిస్తాడు, గనుక మనం తండ్రి ప్రేమను, కుమారుడైన యేసు ప్రేమను వ్యక్తిగతంగాను, శక్తివంతంగాను, సన్నిహితంగాను అనుభవిస్తాం.

పరిశుద్ధాత్ముడు **ఎవరిని** గురించి సాక్ష్యమిస్తాడు, **ఎవరికి** మహిమ తెస్తాడు? **యోహాను 16:13-15** చదవండి

---

దేవుని ప్రేమ మన హృదయాల్లోకి వ్యక్తిగతంగాను, శక్తివంతంగాను, సన్నిహితంగాను **ఎలా** పోయబడుతుంది? **రోమీయులకు 5:5-8** చదవండి

---

**రోమీయులకు 8:14-16** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి పరిశుద్ధాత్ముని ప్రేమను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

---

---

---

విశ్వాసులందరు 'దేవుని కుమారులు' (పురుషులు మరియు స్త్రీలు). ఎందుకంటే, వారు ఆయన ఆత్మను పొందుతున్నారు గనుక. 'దేవుని కుమారులు' అనే మాట, ఇప్పుడు మనం వారసత్వంద్వారా దేవునితో ఏ విధమైన సంబంధాన్ని సంపాదించుకుంటామో ప్రత్యక్షపరుస్తుంది. ఈ దత్తు, చట్టబద్ధమైన అన్ని హక్కులు గల జ్యేష్ఠ కుమారుని అనగా రాజుల రక్తంగల జ్యేష్ఠ కుమారుని వంటిది. కాబట్టి, దేవుని రాజ్యానికి రాజైన యేసుతో మనం సమాన వారసులమౌతాము.

## సాక్ష్యమివ్వు

మీరు దేవుని బిడ్డ (రాజుల రక్తంగల జ్యేష్ఠ కుమారుని వలె) అని తెలుసుకోవడం మీకు **ఎలాంటి** అర్థాన్నిస్తుంది?

ఈ వాక్యభాగంనుండి దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

# సభ 9: నేను ఉన్న రీతిగానే అంగీకరించటం

*ఆయన ప్రేమలో కనుగొనబడింది. నేను ఉన్న రీతిగానే అంగీకరింపబడ్డాను. నిత్యత్వమునకు బంధింపబడ్డాను. సంపూర్ణ జీవంలో. నేను శాశ్వతంగా మార్పు చెందాను. ఉన్నవాడను అనే గొప్పవాడి ద్వారా.*


## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

## ఆరాధన

నేను ఉన్న రీతిగానే దేవునిచే అంగీకరింపబడ్డాను అని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## నాలుగు కార్డుల తర్ఫీదు తరగతి



**మెట్టు 1:** ఒక్కొక్కరు ఒక ఖాళీ కాగితపు ఠావును తీసికొని, దాన్ని నాలుగు ముక్కలుగా కత్తిరించాలి. ప్రతి ఒక్కరు తమ కార్డు ముందు భాగంలో కింద పేర్కొబడిన ఒక్కో వస్తువును చూపే ఒక బొమ్మను గీయాలి.

కార్డు 1 = నేను. కార్డు 2 = నా కుటుంబం. కార్డు 3 = నా చదువు. కార్డు 4 = నా గ్రామం.

**మెట్టు 2:** ప్రతి ఒక్కరు వారిని గురించి, వారి కుటుంబం, వారి బడి, వారి సమాజాన్ని గురించి సులభమైన బొమ్మలు, మాటల ద్వారా తమ నాలుగు కార్డుల ఒక్కోదాని వెనుక భాగంలో వర్ణించాలి. కార్డుల మీద పేర్లేవీ రాయకూడదు.

కార్డు 1: నన్ను గూర్చి నాకు ఏమనిపిస్తుంది? (సంతోషంగా లేక విచారంగా ఉన్న ముఖాన్ని గీయండి.) నేను ప్రేమించబడుతున్నాను అనిపిస్తుందా? నా సమాజం నన్ను అంగీకరిస్తుందనిపిస్తుందా? నేను ఎందులో ప్రవీణున్ని? నేను ఏమి చేయడం నాకు యిష్టం? నాకు ఏ జంతువు యిష్టం? నాకు ఏ భోజనం యిష్టం? నా కలలు ఏవి? ఏదంటే నాకు భయం?

కార్డు 2: నా కుటుంబంలో ఎవరున్నారు? నా కుటుంబం ఆరోగ్యం ఎలా ఉంది? నా కుటుంబం ఎవరిని లేదా ఏ దేవున్ని నమ్ముతుంది? ఏవి నాపై అధికారం కలిగి ఉన్నాయి (సంతోషంగా లేక విచారంగా ఉన్న ముఖాన్ని గీయండి.)

కార్డు 3: నన్ను గురించి నాకు ఏమనిపిస్తుంది? (సంతోషంగా లేక విచారంగా ఉన్న ముఖాన్ని గీయండి.) నా చిన్నతనంలో నేను నేర్చుకున్న ముఖ్య విషయం ఏమిటి? దీన్ని నాకు నేర్పిన వ్యక్తి ఎలా ఉండేవాడు? ఏ పాఠ్యభాగం లేదా విషయం నేర్చుకోడానికి నాకు ఇష్టంగా ఉండేది? ఏ పాఠ్యభాగం లేదా విషయం నేర్చుకోడానికి నాకు కష్టంగా ఉండేది? ఏ పాఠ్యభాగం లేదా విషయం నేర్చుకోడానికి నాకు సులభంగా ఉండేది? ఏ ప్రదేశాలు నాకు క్షేమంగా అనిపించవు? ఏ ప్రదేశాలు నాకు క్షేమంగా అనిపిస్తాయి?

కార్డు 4: నేను నివసించే ప్రదేశంలో ఏవి నాకిష్టం? నేను నివసించే ప్రదేశంలో ఏవి నాకిష్టం లేదు? నేను నివసించే ప్రదేశంలో పెద్దవారు ఏమి చేస్తారు? నేను నివసించే ప్రదేశంలో పెద్దవారు నాకు ఎలా సహాయపడతారు?

**మెట్టు 3:** ప్రతి ఒక్కరు తమ కార్డుల మీద పై సమాచారాన్ని ముగించిన తరువాత ఆ కార్డులను వారు మీకు ఇవ్వాలి. వాటిని వారి వారి నాలుగేసి చొప్పున కట్టలుగా ఉంచండి.

**మెట్టు 4:** ఒక్కొక్కరికి వారివి కాని నాలుగేసి కార్డుల కట్టను ఇవ్వండి. వారు ఎవరనేది రహస్యంగా ఉంచాలి, వారికివ్వబడిన నాలుగేసి కార్డుల కట్ట ఎవరిదో ఎవరికీ తెలియ కూడదు.

**మెట్టు 5:** వారికివ్వబడిన నాలుగేసి కార్డుల కట్టలోని విషయాలను ఒక్కొక్కరుగా ప్రతి ఒక్కరు గుంపుతో పంచుకుంటారు.

## సమూహ చర్చ

ఒక్కో కార్డుల కట్ట ఫలితాలను చర్చించండి. జవాబులను రాయండి.

ఒక్కో వ్యక్తి తమను గురించి, తమ పరిస్థితులను గురించి అనుకుంటున్న విషయాల మధ్య గల పోలికలు లేక సంబంధాలు **ఏవి**?

ఒక్కొక్కరి మధ్య గల కొన్ని భేదాలు **ఏవి**?

**ఆదికాండం 29:31-35** చదవండి

## సమూహ చర్చ

లేయా మరియు దేవున్ని గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

**31వ వచనం** లేయాను గురించి దేవునికి ఏమి తెలుసు?

**32వ వచనం** మగ పిల్లవాడు కలిగినందుకు ఫలితంగా ఏమి జరుగుతుందని లేయా ఆశిస్తూ ఉంది?

**33వ వచనం** ఆమెకు మగ పిల్లవాడు కలిగినందుకు ఫలితంగా లేయా భర్త లేయాను ప్రేమించాడా?

**34వ వచనం** ముగ్గురు మగ పిల్లలు కలిగిన తరువాత లేయా భర్త లేయాను ప్రేమించాడా?

**35వ వచనం** నలుగురు మగ పిల్లలు కలిగిన తరువాత లేయా ఏమని చెప్పింది?

ప్రేమించబడాలి, అంగీకరించబడాలి అనే మన అవసరతను దేవుడు చూస్తాడు. దేవుడు తానే ఆమెను ఎంత ప్రేమిస్తున్నాడో ప్రత్యక్షపరచడానికిగాను, మగ పిల్లవాడు కలగాలి అనే లేయా హృదయ వాంఛను దేవుడు తీర్చాడు. దేవుడు తన ప్రణాళికలో ఆమెకు ఒక స్థానాన్ని కూడ కలిగి యున్నాడు. ఆమె నాలుగవ కుమారుని నుండి రక్తమాంస ధారుడైన దేవుడైన యేసు వచ్చిన గోత్రం వచ్చింది. ఇది ప్రాచీన ఇశ్రాయేలు దేశపు పండ్రెండు గోత్రములలో ఒకటి.

దేవుని చేత మనం ఎంతగా ప్రేమించబడుతున్నామో, మనం ఉన్న రీతిగానే దేవుడు మనలను ఎలా అంగీకరిస్తాడో, ఆయన దృష్టిలో మనం ఎంత అందంగా ఉన్నామో, మరియు లోకం సృష్టించబడక ముందే ఆయన మనలను తన ప్రణాళికలో భాగంగా ఉండడానికి ఎన్నుకున్నాడు అనీ మనం తెలుసుకున్నప్పుడు, మనం యిక ఎంతమాత్రం యితరుల ప్రేమనుగాని, అంగీకారాన్నిగాని ఎదురుచూడం. కాబట్టి అప్పుడు, మనం నిజంగా విడుదల పొందాం. మనం ఆయన ప్రేమ, ఆయన సమ్మతి ఎంతో ఎక్కువ అనే ఇప్పటి నిజంలో నివసిస్తాం.

మనం ఉన్న రీతిగానే అంగీకరించబడ్డాము అని మనం తెలిసికున్నప్పుడు, ఏమి చేయటానికి మనం శక్తిమంతులమయ్యాము? **రోమీయులకు 15:7** చదవండి

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**? **అపొస్తలుల కార్యములు 10:34** చదవండి

ఈ వాక్యాలనుండి దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

# సభ 10: పోలిక - ఆత్మద్వారా పుట్టటం

*దేవుడు: రక్తమాంసాలద్వారా పుట్టిన వారందరు రక్తమాంసాలు గలవారై ఆత్మ ద్వారా పుట్టటంకోసం, రక్తమాంసాలద్వారా పుట్టిన ఆత్మ రక్తమాంసాల బలియాగమవ్వటానికి.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

నేను ఆత్మద్వారా పుట్టాను, దేవుని బిడ్డను అని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం

మనం నేర్చుకున్న విధంగా, యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని విశ్వసించిన విశ్వాసులందరు దేవుని ఆత్మను - పరిశుద్ధాత్ముడిని తమలో పొందుకుంటారు. ఇప్పుడు ఇది మన వారసత్వ స్వాస్థ్య సమయం, దుష్టుడు పాడుచేసిన లోకంలో, ఇక్కడే, ఈ భూమి మీదనే దేవుని రాజ్యంలో నివసిస్తూ, మనం దేవుని పిల్లలం (రాజుల రక్తంగల జ్యేష్ఠ కుమారుని వలె), యేసుతో సహవారసులం.

దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు గనుక, ఆయన మనలో ఒకడవటానికి ఎంచుకున్నాడు, మరియు చరిత్రలో ఆ సమయంలో, యేసు, పరిశుద్ధాత్ముని బీజము ద్వారా, ఒక స్త్రీకి రక్తమాంసాలు గలవాడై పుట్టాడు. అందుచేత, రక్తమాంసాల వలన పుట్టిన మనం, యేసు తానేయైన రక్తమాంసాల నిష్కళంక శాశ్వత బలియాగాన్ని విశ్వసించి, స్వీకరించుట ద్వారా ఆత్మద్వారా పుట్టాం.

**యోహాను 1:12-13** చదవండి

రక్తమాంసాల వలన పుట్టిన మనుష్యుడు ఎందుకు ఆత్మ ద్వారా పుట్టవలసి వచ్చిందో దేవుని కథ, ఆయన నిజమైన ప్రేమ కథ అయిన బైబిలునుండి పరిశీలనగా చదువుకుందాం.

**1 కొరింథీయులకు 15:47-51** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి మొదటి మనుష్యుని (రక్తమాంసాల వలన పుట్టినవాని) మరియు రెండవ మనుష్యుని (రక్తమాంసాలతో పుట్టినవాడైన ఆత్మ వలననైన యేసుని) గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

మొదటి మనుష్యుడు **దేనితో** చేయబడ్డాడు?

______________________________

మనం యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని విశ్వసించక మునుపు **ఎవరి** స్వరూపం, పోలిక, గురుతు మనం కలిగియున్నాం?

______________________________

మనం యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని విశ్వసించినప్పుడు **ఎవరి** స్వరూపం, పోలిక, గురుతు మనం కలిగియుంటాం?

---

ఇప్పుడు ఇది మన వారసత్వ స్వాస్థ్య సమయం. మనం దుష్టుడు పాడుచేసిన లోకంలో, ఇక్కడే, ఈ భూమి మీదనే దేవుని రాజ్యంలో నివసిస్తూ, యేసు పోలిక కలిగి, ఆయన ఆత్మ - పరిశుద్ధాత్మని వలన రక్తమాంసాలతో పుట్టి, దేవుని బిడ్డలం (రాజుల రక్తంగల జ్యేష్ఠ కుమారుని వలె), యేసుతో సహవారసులం.

**1 కొరింథీయులకు 15:50-55** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి మట్టితో చేయబడ్డ మనుష్యుని (రక్తమాంసాల వలన పుట్టినవాని) పోలికను, ఆత్మ వలననైన (రక్తమాంసాలతో పుట్టినవాడైన) యేసును గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

రక్తమాంసాల వలన పుట్టినవాని స్వభావం, పోలిక **ఏమై** ఉంది?

---

యేసు స్వభావం, పోలిక **ఏమై** ఉంది?

---

మొదటి మనుష్యుడు వివిధమైనవాటిని సంగ్రహించి, దుష్టుని మోసం, మంచి చెడ్డల జ్ఞానంలో పాలుపుచ్చుకొని, వానితో ఒక్కడవడానికి ఎంచుకొని, నాశనం కాబడే బీజం అయ్యాడు. ఫలితంగా, మనుష్యులందరు ఈ నాశనం కాబడే స్వభావంతో పుట్టారు. రెండవ మనుష్యుడు యేసు, నాశనం కాబడని బీజమైన పరిశుద్ధాత్ముని బీజం ద్వారా ఒక స్త్రీ ద్వారా పుట్టి, రక్తమాంసధారి అయ్యాడు. యేసు పరిపూర్ణ శరీర, రక్త బలియాగం.

**రోమీయులకు 5:14-19** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి మట్టితో చేయబడ్డ మనుష్యుని (రక్తమాంసాల వలన పుట్టినవాని) ఫలితాలను, ఆత్మ వలననైన (రక్తమాంసాలతో పుట్టినవాడైన) యేసుని ఫలితాలను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

మొదటి మనుష్యుని అపరాధం వలన కలిగిన ఫలితం **ఏమిటి**?

---

**16వ వచనం** ____________________

**17వ వచనం** ____________________

తన్ను చేర్చుకొనేవారందరికి తానేయైన రెండవ మనుష్యుని ఉచిత బహుమాన ఫలితం **ఏమిటి**?

______

**16వ వచనం** ______

**17వ వచనం** ______

**కొలొస్సయులకు 2:13-15** చదవండి

మొదటి మనుష్యుని అపరాధం వలన కలిగిన ఫలితం **ఏమిటి**?

**13వ వచనం** ______

______

తన్ను స్వీకరించే వారందరికి తానేయైన రెండవ మనుష్యుని ఉచిత బహుమాన ఫలితం **ఏమిటి**?

**13వ వచనం** ______

______

**14వ వచనం** ______

**15వ వచనం** ______

ఇప్పుడు ఇది మన వారసత్వ స్వాస్థ్య సమయం. మరణశిక్ష, న్యాయ విమర్శ మరియు దోషంనుండి విముక్తులమై, నీతిమంతులంగా చేయబడి, ఈ జీవితంలో మన శరీరంపై మరియు యేసు అధికారం, పరిపాలనకు విరుద్ధంగా నిలిచే దుష్ట శక్తులన్నిటిపై రాజ్యమేలుతాం. ఇక సాతానుగాని, దుష్ట శక్తులుగాని మనలను నిందించలేవు, ఎందుకంటే, వాటి శక్తులు, ఆయుధాలన్ని సిలువలో యేసు విజయంద్వారా వాటియొద్దనుండి తొలగించబడ్డాయి గనుక.

దుష్టుడు పాడుచేసిన ఈ లోకంలో, మనం ఆత్మద్వారా జన్మించిన రక్తమాంసాలు గలవారమై, యేసు విజయంలో జీవించి, బతికింపబడ్డాం.

మనకు భవిష్య వారసత్వ స్వాస్థ్య సమయం కూడ ఉంది.

**1 కొరింథీయులకు 15:20-23** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

ఈ బైబిలు భాగంనుండి మట్టితో చేయబడ్డ మనుష్యుని వలని (రక్తమాంసాల వలన పుట్టినవాని) ఫలితాలను, ఆత్మ వలననైన (రక్తమాంసాలతో పుట్టినవాడైన) యేసు వలని ఫలితాలను గురించి మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

చనిపోయినవారిలోనుండి లేచినది **ఎవరు**?

______

యేసు తన మహిమతో ఈ లోకానికి తిరిగి వచ్చినప్పుడు, ఎప్పటికీ వయస్సు తరగని, ఖాయిలాపడని, వడలని, నిష్కళంకమైన శరీరాలతో, చనిపోయినవారిలోనుండి లేచేవారు **ఎవరు**?

______

**ప్రకటన 1:18** చదవండి

ఆత్మద్వారా పరిపూర్ణ శరీర, రక్త బలియాగమై, చనిపోయి, మరల సంపూర్ణ పునరుత్థాన శరీరంతో బతికినవాడై, పరలోకానికి ఆరోహణుడై, ఇక ఎప్పటికీ జీవించేవాడై, చావు, నిత్యత్వంపై అధికారం గలిగియున్నవారు **ఎవరు**?

---

**ప్రకటన 1:5-6** చదవండి

నమ్మకమైన సాక్షి, మొట్ట మొదటి పునరుత్థాన శరీరం, అత్యున్నత శక్తి, అన్నిటిపైన ఏలువాడు **ఎవరు**?

---

యేసు **ఎందుచేత** మనకొరకు దీనినంతా చేశాడు?

---

మనం విశ్వసించి, యేసు తానేయైన రక్తమాంసాల బలియాగమనే యేసు ఉచిత బహుమతిని పొందినప్పుడు, ఆత్మద్వారా జన్మించిన దేవుని పిల్లలమవ్వటంతోబాటు, మనమింకా **ఏమి** అవుతాం?

---

---

యేసు పునరుత్థానం మొట్ట మొదటి శరీర సంబంధమైన సంపూర్ణ శరీర పునరుత్థానం. తద్వారా మనం దుష్టుడు పాడుచేసిన లోకంలో ఇప్పుడు విజయులమై జీవించడమే కాక, ఎప్పటికీ వయస్సుడగని, వడలని, చావులేని, నిష్కళంకమైన పునరుత్థాన శరీరాలు కలిగిన మన శాశ్వతమైన ఉనికిని గురించిన భవిష్యత్కాల నిరీక్షణతో, దుష్టుడు పాడు చేయని ఒక కొత్తదైన ప్రపంచంలో జీవించగలం. యేసు భూలోకానికి తిరిగి వచ్చినప్పుడు, యేసు తానేయైన రక్తమాంసాల బలియాగమనే యేసు ఉచిత బహుమతిని పొందిన మనం, మన సంపూర్ణ పునరుత్థాన శరీరాలను పొందగలం.

మానవజాతి అపరాధానికి ఫలితంగా, దేవుని సృష్టి దుష్టునిచే పాడు చేయబడింది. అసమానత్వం, హింస, దుష్టత్వం, చావు రాజ్యమేలాయి. దేవుడు మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు గనుక, యేసు పరిశుద్ధాత్ముని బీజం ద్వారా, ఒక స్త్రీకి రక్తమాంసాలు గలవాడై పుట్టటానికి ఎంచుకున్నాడు. మనమందరం వర్తమానకాలంలోను, భవిష్యత్కాలంలోను మన వారసత్వ స్వాస్థ్యాన్నంతటినీ  పొందటానికి, రక్తమాంసాలతో ఆత్మద్వారా పుట్టిన కుమారులం కాగలిగేలా, వారసత్వ స్వాస్థ్యానికి జ్యేష్ఠ కుమారుడిగా ఆయన తన స్వంత సృష్టి యొద్దకు వచ్చాడు. హల్లెలూయ!

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకున్న ముఖ్య విషయం **ఏమిటి**?

---

---

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

---

---

# సభ 11: మిక్కిలి ప్రియమైనవారిలోనికి అంగీకరించటం

*రెండు మానవ అవసరతలు: అంగీకరించబడాలి అని కోరుకోవడం, ప్రేమించబడాలి అని కోరుకోవడం. దేవుడు మనలను (ప్రత్యేక ఘనతతో) మిక్కిలి ప్రియమైనవారిలోనికి (యేసు మిక్కిలి ప్రేమించినవారిలోనికి) అంగీకరించబడేలా చేశాడు.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

నేను దేవునిచే ప్రేమింపబడుతున్నాను, క్రీస్తులో ప్రత్యేక ఘనత, ఆశీర్వాదాలను పొందుతున్నాను అని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం

మనం నేర్చుకున్న విధంగా, యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని విశ్వసించిన విశ్వాసులందరు దేవుని ఆత్మను - పరిశుద్ధాత్మున్ని తమలో పొందుకుంటారు. ఇప్పుడు ఇది మన వారసత్వ స్వాస్థ్య సమయం, దుష్టుడు పాడుచేసిన లోకంలో ఇక్కడ ఈ భూమి మీదనే దేవుని రాజ్యంలో నివసిస్తూ, మనం దేవుని పిల్లలం (రాజుల రక్తంగల జ్యేష్ఠ కుమారుని వలె), యేసుతో సహవారసులం.

దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు గనుక, ఆయన మనలో ఒకడవటానికి ఎంచుకున్నాడు, మరియు చరిత్రలో ఆ సమయంలో, యేసు పరిశుద్ధాత్ముని బీజం ద్వారా, ఒక స్త్రీకి రక్తమాంసాలు గలవాడై పుట్టాడు. అందుచేత, రక్తమాంసాల వలన పుట్టిన మనం, యేసునందలి రక్తమాంసాల నిష్కళంక శాశ్వత బలియాగాన్ని విశ్వసించి, స్వీకరించుట ద్వారా ఆత్మద్వారా పుట్టాం.

మనం దేవుని ప్రేమ, ఆశీర్వాదం, చిత్తం (హృదయాభిలాష), శాశ్వతమైన రక్షణ ఉద్దేశ్యాన్ని ఆయన కథ, ఆయన నిజమైన ప్రేమ కథ అయిన బైబిలునుండి పరిశీలనగా చదువుకుందాం.

**ఎఫెసీయులకు 1:3-14** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

ఆయన మనకు ప్రత్యక్షపరచిన దేవుని చిత్తం, ప్రణాళిక **ఏమిటి**? **9-10 వచనాలను** చదవండి

---

---

ప్రస్తుత కాలంలో మనం ఇప్పటికే కలిగియున్న **దేనిని** తండ్రియైన దేవుడు (గత కాలంలో) మనకు ఇచ్చాడు? **3వ వచనం** చదవండి

---

ఈ ఆశీర్వాదం **ఎక్కడ** ఉంది?

---

మనం దీన్నంతా పొందడానికి మనం **ఎవరిలో** ఉన్నాం?

ప్రస్తుత కాలంలో, క్రీస్తు పరలోక అధికార స్థలంలో కూర్చొని యున్నట్లు, మనం కూడ కూర్చుంటాం. ప్రస్తుత కాలంలో, క్రీస్తువలె మనకు కూడ ప్రతి పరలోక ఆశీర్వాదం ఉంది. తరువాత వచనాలు ఈ ఆశీర్వాదాల వివరాలను కొన్నిటిని సంక్షేపంగా వివరిస్తాయి.

తండ్రియైన దేవుడు మనకనుగ్రహించిన (గత కాలంలో) క్రీస్తుతో కూడ, మనం **ఎవరం** అయి ఉన్నాం (ప్రస్తుత కాలంలో)? దీన్ని వ్యక్తిగతమైనదిగా ఎంచి, మీ జవాబుకు ముందు నేను అని రాయండి.
**4-6 వచనాలు** చదవండి

యేసు దేవుని 'మిక్కిలి ప్రియమైన' కుమారుడు, తండ్రి ప్రేమకు అత్యధిక పాత్రుడు. మనం కూడ (ఉన్న రీతిసే) ఆయన ప్రేమనుబట్టి అంగీకరింపబడిన 'బిడ్డలం'. ప్రస్తుత కాలంలో మనం తండ్రి, కుమారుల సంపూర్ణ ప్రేమ సంబంధం అనే ఆత్మీయ నిజంలో జీవిస్తున్నాం. మనం ఆయన హృదయాభిలాషయై ఉన్నాం.

తండ్రియైన దేవుడు మనకనుగ్రహించిన (గత కాలంలో) క్రీస్తుతో కూడ మనం **ఎవరం** అయి ఉన్నాం (ప్రస్తుత కాలంలో)? దీన్ని వ్యక్తిగతమైనదిగా ఎంచి, మీ జవాబుకు ముందు నేను అని రాయండి.
**7-8 వచనాలు** చదవండి

తండ్రియైన దేవుడు మనకనుగ్రహించిన (గత కాలంలో) క్రీస్తుతో కూడ మనం **ఎవరం** అయి ఉన్నాం (ప్రస్తుత కాలంలో)? దీన్ని వ్యక్తిగతమైనదిగా ఎంచి, మీ జవాబుకు ముందు నేను అని రాయండి.
**11-12 వచనం** చదవండి

తండ్రియైన దేవుడు మనకనుగ్రహించిన (గతకాలంలో) క్రీస్తుతో కూడ మనం **ఎవరం** అయి ఉన్నాం (ప్రస్తుత కాలంలో)? దీన్ని వ్యక్తిగతమైనదిగా ఎంచి, మీ జవాబుకు ముందు నేను అని రాయండి.
**13-14 వచనాలు** చదవండి

ప్రస్తుత కాలంలో, క్రీస్తు పరలోక అధికార స్థలంలో కూర్చొని యున్నట్లు, మనం కూడ కూర్చుంటాం అని జ్ఞాపకముంచుకోండి. ప్రస్తుత కాలంలో, క్రీస్తువలె మనం కూడ ప్రతి పరలోక ఆశీర్వాదాన్ని కలిగి ఉన్నాం.

**ఎఫెసీయులకు 1:21-23** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

ప్రస్తుత కాలంలోను, భవిష్యత్కాలంలోను యేసు **ఎంతటి** శక్తిని, అధికారాన్ని కలిగియున్నాడు?
**21వ వచనం** చదవండి

---

యేసుయొక్క సంపూర్ణత **ఎవరు**? **23వ వచనం** చదవండి

---

యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని నమ్మిన విశ్వాసులందరి సంపూర్ణత **ఎవరు**?

---

**ఎఫెసీయులకు 2:4-9** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

ప్రస్తుత కాలంలో క్రీస్తు యేసులో మనం **ఏమి** కలిగి ఉన్నాం? **5-6 వచనాలు** చదవండి

---

---

**ఎందుకు** దేవుడు మనలను జీవింపచేసి, క్రీస్తు శక్తి, అధికారంతో పరలోక స్థలాల్లో ఒకరిగా కూర్చోటానికి మనలను తిరిగి లేపాడు? **4-8 వచనాలు** చదవండి

---

---

రక్షణ **ఎందువలన** దేవునినుండి కలిగిన బహుమానం? **8-9 వచనాలు** చదవండి.

---

---

**ఎఫెసీయులకు 1:15-19** చదవండి

అపొస్తలుడైన పౌలు పరిశుద్ధుల కోసం **ఏమని** ప్రార్థిస్తాడు?

**17వ వచనం** ______

**18వ వచనం** ______

---

**19వ వచనం** ______

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకొనే ముఖ్య విషయం **ఏమిటి**?

---

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

---

---

# సభ 12: సంబంధాలు

*సదస్సు ప్రతినిధి: 'ద్రాక్షవల్లి సంబంధాన్ని గురించి నేర్చుకున్నాను, యేసు నుండి సమయాన్ని పొంది, తండ్రి చిత్తానికి అప్పగించుకున్నాను, ఇది నాకు బహు ముఖ్యం.'*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

యేసులో ఏకత్వాన్ని, లేదా యేసుతో ద్రాక్షావల్లి మరియు తీగెల సంబంధాన్ని, లేదా యేసు ప్రేమలో జీవించటాన్ని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

### కథ

నీవొక పెద్ద ద్రాక్షావల్లి కొమ్మవని ఊహించుకో.

నీవు ద్రాక్షావల్లి ప్రధాన కాండంతో జతకట్టబడి, తోటమాలి ఇష్టానికి అప్పగించుకొని ఉన్నావు.

నీవు చేస్తున్నదంతా అక్కడ వేలాడడమే, వేరే ఏమీ లేదు, కేవలం ప్రధాన కాండంనుండి వేలాడడమే.

ఇప్పుడు నీవు ప్రధాన కాండానికి వేలాడుతున్నావు కాబట్టి, ద్రాక్షావల్లి మంచితనమంతా వేర్లలోనుండి ప్రధాన కాండంద్వారా సహజంగా నీలోకి ప్రవహిస్తూ ఉంది. దాని నీళ్లు, దాని పోషక పదార్థాలు; ద్రాక్షావల్లిలోనుండి సమస్తం నీలోకి ప్రవహిస్తూ ఉంది.

నీవు చేస్తున్నదల్లా ద్రాక్షావల్లితోకూడా దాని మంచినంతా తీసుకొంటూ వేలాడుతూ వుండడమే.

ఒక రోజు, నీకు 'పులకరించే' ఒక అనుభవం కలుగుతుంది. నీవు పెరిగావని నీవు గ్రహించగలుగుతావు.

చిన్న చిన్న పళ్ల గుత్తులు రావడం మొదలౌతుంది. తలెత్తుతుంది (ప్రేమ), తలెత్తుతుంది, తలెత్తుతుంది (సంతోషం, సమాధానం), తలెత్తుతుంది, తలెత్తుతుంది, తలెత్తుతుంది (సహనం, దయ, మంచితనం), తలెత్తుతుంది, తలెత్తుతుంది, తలెత్తుతుంది (విశ్వాసం, సాత్వికం, ఇంద్రియ నిగ్రహం).

నీపై సూర్యుడు ప్రకాశిస్తూ, వర్షం కురుస్తుండగా, లోపల ద్రాక్షావల్లినుండి జీవ జలాలు, పోషక పదార్థాలు మెల్లగా ప్రవహిస్తూ ఉంటాయి. ఇది ఎలా జరుగుతూ ఉంది? నీవు ఏమీ చేయడం లేదే!

నీవు చేస్తున్నదల్లా ద్రాక్షావల్లితోకూడా దాని మంచినంతా తీసుకొంటూ వేలాడుతూ వుండి పోవడమే.

అదే తోటమాలి ఇష్టం కూడా.

సహజంగా, నీళ్లు పైనుండి కిందికి ప్రవహిస్తాయి, వర్షం, నదులు, గుంటలు మొదలైనవన్నీ కూడా. ఒక ద్రాక్షావల్లి బతకాలంటే నీళ్లు అవసరం. నీళ్లు లేకుంటే అది చచ్చిపోతుంది. ఒక కొమ్మ నీళ్లు తీసుకోవాలంటే, అది ప్రధాన కాండంనుండి తాగాలి - ప్రధాన కాండంనుండి పొందాలి. బతికి, పళ్లు కాయడానికి కొమ్మ తప్పక నీళ్లు తాగాలి.

*అన్నిటినీ దేవుడే సృష్టించాడు గనుక ప్రకృతి సంబంధమైనవి ఎలాగో, ఆత్మ సంబంధమైనవి కూడ అలాగే ఉంటాయి.*

ఆత్మ సంబంధమైన వాటిలో, జీవ జలాలు దేవుని సింహాసనంనుండి యేసుద్వారా పైనుండి కిందికి కొమ్మలలోకి ప్రవహిస్తాయి. కొమ్మలు వర్షంనుండి నీళ్లు తాగవు - వర్షం భూమిలోకి వెళ్తుంది. నిజానికి కొమ్మలు ద్రాక్షావల్లిలోని మంచినంతా వేరు, ప్రధాన కాండంనుండి పొందుకొంటూ, ప్రధాన కాండంనుండి నీళ్లు తాగుతాయి.


**యోహాను 15:1-8** చదవండి

ఈ బైబిలు భాగాన్ని ధ్యానించి, దానిని పలుమార్లు తిరిగి చదవండి.

## సమూహ చర్చ

మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

తోటమాలి **ఎవరు**?



ద్రాక్షావల్లిలో ప్రధాన కాండం **ఎవరు**?

ద్రాక్షావల్లిలో ప్రధాన కాండంనుండి వేరేగా ఉన్న కొమ్మ **ఎవరు**?

నిలచి ఉండడం అంటే **ఏమిటి**?

నేను **ఎలా** నిలచి ఉండగలను?

ప్రకృతిలో బతికి, పళ్లు కాయాలంటే, కొమ్మ పోషక పదార్థాలను లేక ఆహారాన్ని తినాలి.

**యోహాను 4:34** చదవండి

## సందర్భం

ఈ లేఖన భాగంలో యేసు ఒక వెలివేయబడ్డ స్త్రీతో మాట్లాడుతున్నాడు. యేసు ప్రాచీన ఇశ్రాయేలు దేశపు పండ్రెండు గోత్రాలలోని ఒక దానిలో జన్మించాడు. పూర్వం ఆ కాలంలో, ప్రాచీన ఇశ్రాయేలీయులు సమరయవారితో, మరి ముఖ్యంగా, తన స్వంతవారిచేతనే వెలివేయబడిన స్త్రీతో మాట్లాడేవారు కారు, కాని యేసు (రక్తమాంసధారుడిగా ఉన్నవాడు) ఈ వెలివేయబడ్డ స్త్రీని సమీపించాడు, ఆమెతో జీవ జలాలను గురించి (దైవాత్మయైన పరిశుద్ధాత్మున్ని గురించి) మాట్లాడాడు, తానెవరైందీ, అంటే, ఈ జీవజలాలకు తానే మూలమని ఆమెకు ప్రత్యక్షపరచుకుంటాడు. యేసు శిష్యులు తిరిగి వచ్చినప్పుడు, యేసు వారికి తన ఆహారం ఏదైనదీ, మరియు కోతకు వచ్చిన పొలాన్ని గురించీ బోధిస్తాడు. యేసు శిష్యులు తిరిగి వచ్చినప్పుడు, యేసు వారికి తన ఆహారం ఇదేనని, కోతకు వచ్చిన పొలాన్ని గురించి బోధిస్తాడు.

ఈ మధ్యలో, యేసు వెలివేయబడ్డ స్త్రీ దగ్గరకు వెళ్లి, తానెవరైంది ప్రత్యక్షపరచుకొని, కోతకు వచ్చిన పొలాలు, అంటే, తనను ఇంకా తెలుసుకోవలసి యున్నవారిని గురించి మాట్లాడి, తన ఆహారం ఏమై ఉందో దానిని ప్రత్యక్షపరుస్తాడు.

తాను ఆధారపడ్డ తన ఆహారం **ఏదని** యేసు చెప్పాడు?

---

*అన్నిటినీ దేవుడే సృష్టించాడు గనుక పకృతి సంబంధమైనవి ఎలాగో, ఆత్మ సంబంధమైనవి కూడ అలాగే ఉంటాయి.*

ఆత్మీయంగా మనం తండ్రి చిత్తానికి అప్పగించుకున్నప్పుడు, ఆయన సన్నిధిలో, ఆరాధనలో, ఆయన వాక్యంలో ఆయనతో సమయాన్ని గడపుతూ, ఆయన మంచితనాన్నంతా ఆయననుండి పొందుతూ ఉండగా, ఆయన ఆత్మద్వారా మనం దిన దినం ఎక్కువగా, మరింత ఎక్కువగా మార్పు చెందుతాం.

మనం యేసునుండి పొంది, తండ్రియైన దేవుని చిత్తానికి అప్పగించుకొన్నప్పుడు, మనం **ఎవరి** స్వరూపంలోకి మార్పుచెందుతాం? **2 కొరింథీయులకు 3:17-18** చదవండి

---

మనం జీవజలాన్ని తాగి, తండ్రి చిత్తానికి అప్పగించుకొన్నప్పుడు **ఏమి** జరుగుతుందని యేసు వెల్లడి చేస్తున్నాడు?

---

**యోహాను 15:8** చదవండి

పండ్లను గురించి హామీ ఉంది. *అన్నిటినీ దేవుడే సృష్టించాడు గనుక పకృతి సంబంధమైనవి ఎలాగో, ఆత్మ సంబంధమైనవి కూడ అలాగే ఉంటాయి.*

తండ్రి చిత్తానికి అప్పగించుకొని, ప్రతి దినం ఆయన సన్నిధిలో జీవజలాన్ని తాగితే, **అప్పుడు**, పరిశుద్ధాత్ముడు మనలను మరి ఎక్కువగా యేసువలె అవడానికి మార్పు చెందిస్తాడు. ఆయన స్వభావం మన స్వభావం అవుతుంది. యేసు చెట్టు యేసు పండ్లను ఉత్పత్తి చేస్తుంది. అవి ఆత్మ ఫలాలు.

మనం తండ్రియైన దేవుని చిత్తానికి అప్పగించుకొన్నప్పుడు, యేసు నుండి మనం పొందే దైవ స్వభావం లేదా యేసు గుణాలు **ఏవి**? ఆత్మ ఫలం **ఏది**? **గలతీయులకు 5:22-23** చదవండి

---

ఫలాల్ని ఉత్పత్తి చేసేది **ఎవరు**?

---

దేవుడు మనలను ఎంత ప్రేమిస్తున్నాడో మనకొక ప్రత్యక్షత కలిగి**నప్పుడు**, ఆయన సన్నిధిలో మన తండ్రి చిత్తానికి అప్పగించుకున్నప్పుడు, ఆయన మరి ఎక్కువగా మనకు తనను ప్రత్యక్ష పర్చుకుంటాడు. ఎందుకంటే, అది ఆయన చిత్తం మరియు మనం దేవుని సంపూర్ణతతో నిండుకుంటాం గనుక. మనం ఆయన సన్నిధిలో ప్రతి దినం ఉండడం వలన, యేసునుండి పొందుకొంటూ, మన తండ్రి చిత్తానికి అప్పగించుకొంటే, ఆయన మనలను మారుస్తాడు, ఎందుకంటే ఇది ఆయన చిత్తం గనుక.

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకున్న ముఖ్య విషయం **ఏమిటి**?

---

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

---

---

# సభ 13: సంబంధాలు -
# ఇతరులను వారు ఉన్నట్టుగానే అంగీకరించటం

*మరల సమాధానపరిచాడు (ఒప్పందపరచటం). పునరుద్ధరించాడు (తిరిగి ఆరోగ్యవంతమైన, నెమ్మదైన, సత్తువగల స్థితిలోనికి తీసుకురావటం). మరల కొత్తదిగా చేశాడు (తిరిగి వృద్ధిచేసి, సమర్ధవంతం చేయటం).*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

దేవుని ప్రేమను, మార్పుచేసే శక్తిని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## పది విత్తనాల సామూహిక అభ్యాసం

మనం నేర్చుకున్న విధంగా, మనకున్న అతి ముఖ్యమైన సంబంధం దేవునితో గల సంబంధం. మనం దేవుని చిత్తానికి అప్పగించుకొని, ఆయన మంచితనాన్నంతా పొందుతూ, ఆయనతో సమయాన్ని గడిపితే, దేవుడు మనల్ని ఒక్కో రోజు యేసు స్వభావంలోకి మారుస్తాడు.

మన ఆవేశాలు, మన భావాలు ఎలా ఉన్నాయి, ఇతరులు మనల్ని ఎలా ఆదరిస్తున్నారు, మనమెలా ఇతరులను ఆదరిస్తున్నాం అనే వాటిని గురించి దేవునికి మనపట్ల ఆసక్తి ఉంది.

## సామూహిక అభ్యాసం

ప్రతి ఒక్కరు ఒకరినొకరు చూడగలిగే విధంగా ఒక వృత్తంగా కూర్చోవాలి. వృత్తం మధ్యలో ప్రతి ఒక్కరు చూడగలిగేలా 10 విత్తనాల అభ్యాస తావును ఉంచండి (*దేవుని రాజ్య కార్యక్రమ అభ్యాస పుస్తకంలోని,* 45వ పేజీని జెరాక్సు చేసుకోండి). దాని ప్రక్కన 10 బియ్యపు గింజలను లేక శెనగ గింజలను లేదా మరి ఏవైన అందుబాటులో ఉన్న గింజలను ఉంచండి. వృత్తంలో ఉన్నవారి సంఖ్య మీ గుంపు సంఖ్య. మూడు నుండి 12 లోపల ఎంతమందైనా ఉండవచ్చు. ఒకవేళ 12 మందికంటె ఎక్కువమంది ఉన్నట్లయితే, రెండు గుంపులు చేయండి. 24 మందికంటె ఎక్కువగా ఉంటే, మూడు గుంపులు చేయండి. ఒక్కో గుంపుకు 10 గింజలు, ఒక 10 విత్తనాల అభ్యాస తావు గుంపు మధ్యలో ఉండాలి.

ఒక్కొక్కరుగా - ప్రతి ఒక్కరు - గుంపులోనివారితో మాట్లాడడానికి అవకాశం ఇవ్వబడుతుంది. ప్రతి ఒక్కరికి సమాన హక్కు ఉంటుంది. ప్రతి ఒక్కరు సమాన ప్రాముఖ్యత గలవారే. ప్రతి ఒక్కరు గుంపులో ప్రముఖమైన వారుగా పనిచేస్తారు. ప్రతి ఒక్కరు అభ్యాస తావులోని ఏ విభాగంగా తమ సమాజం తమను చూస్తుందని తలుస్తారో - విలువ లేనివారుగా చూస్తుందా, లేదా కొద్దిపాటి విలువ గలవారుగా చూస్తుందా, లేదా చాలా విలువ గలవారుగా చూస్తుందా అనే దాన్ని గురించి తమ గుంపుతో పంచుకుంటారు.

సమాజం తమను ఎలా చూసినా, ఆ వ్యక్తి సిగ్గుపడనక్కర లేదు అని ప్రతి ఒక్కరు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. సమాజం ఒక వ్యక్తిని ఎలా చూస్తుంది అనేది చాలా విషయాల ఫలితమై ఉంటుంది, అందులో చాలా విషయాలు ఆ వ్యక్తి స్వాధీనంలో ఉండవు. సరియైన జవాబు: సమాజం నిన్ను ఎలా చూస్తుందనేదాన్ని నీవు ఏ విధంగా గ్రహించుకుంటావు అనేది.

ఒకమారు ప్రతి ఒక్కరు సమాజం తమను ఏ విభాగంలోని వారిగా (విలువ లేనివారుగా లేక కొద్దిపాటి విలువ గలవారుగా లేక చాలా విలువ గలవారుగా) చూస్తుందో పంచుకున్న తరువాత, గుంపులోని ప్రతి ఒక్కరు 10 గింజలను ఎంచుకున్న విభాగాల్లో పెట్టటం ద్వారా తమ గుంపు కనుగొన్న విషయాలను ఎలా తెలియజేస్తారో చర్చిస్తారు. 10 గింజలనూ ఉపయోగించాలి. 10 గింజలు గుంపునంతటిని ఒక్కటిగా తెలియజేస్తాయి.

ఉదాహరణ 1: 8 మంది ఉన్న ఒక గుంపులో, 5 మంది సమాజం తమను విలువ లేనివారుగా చూస్తుందని, ఇద్దరు సమాజం తమను కొద్దిపాటి విలువ గలవారుగా చూస్తుందని, ఒక్కరు సమాజం తమను చాలా విలువ గలవారుగా చూస్తుందని నమ్మితే, అప్పుడు, 10 గింజల్లో 7 గింజలు ఎలాంటి విలువ లేని విభాగంలోను, 2 గింజలు కొద్దిపాటి విలువ గల విభాగంలోను, ఒక్క గింజను మాత్రం చాలా విలువగల విభాగంలోను పెట్టండి.

ఉదాహరణ 2: 6 మంది ఉన్న ఒక గుంపులో, ముగ్గురు సమాజం తమను విలువ లేనివారుగా చూస్తుందని, ముగ్గురు సమాజం తమను కొద్దిపాటి విలువ గలవారుగా చూస్తుందని, 0 మంది సమాజం తమను చాలా విలువ గలవారుగా చూస్తుందని నమ్మితే, అప్పుడు, 10 గింజల్లో 5 గింజలు విలువ లేని విభాగంలోను, 5 గింజలు కొద్దిపాటి విలువ గల విభాగంలోను, 0 గింజలను చాలా విలువగల విభాగంలోను పెట్టండి.

## సమూహ చర్చ

మీరు గమనించినవాటిని చర్చించండి. జవాబులను రాయండి.

సమాజం తమను విలువ లేనివారుగాను లేక, కొద్దిపాటి విలువ గలవారుగాను చూస్తుందని నమ్మేవారు బలపడేలా, మనం **ఏవిధంగా** సమాజం వారిని చాలా విలువ గలవారుగా చూస్తుందని నమ్మేలా బలపరచగలం?

1. ______________________________
2. ______________________________
3. ______________________________
4. ______________________________
5. ______________________________
6. ______________________________

## బైబిలు పఠనము

**లూకా 8:43-55** చదవండి

## సందర్భము

ఈ లేఖన భాగంలో ఒక వెలివేయబడిన స్త్రీ యేసును ముట్టడానికి సమస్తాన్ని సాహసించింది. ఆమె సంస్కృతి ఆమెను అపరిశుభ్రమైనదిగాను, యేసును పరిశుభ్రమైనవాడుగాను పరిగణించవచ్చు.

## సమూహ చర్చ

**43-44 వచనాల్లో** ఒక వెలివేయబడిన స్త్రీకి యేసు స్పర్శతో **ఏమి** జరిగింది?

______________________________

**45వ వచనంలో** యేసు **ఏమన్నాడు**?

---

యేసు, నన్ను ఏమి ముట్టింది అనలేదు గాని, ఎవరు అన్నాడు. ఎవరు అంటే, ఒక వ్యక్తి. ఆమెను కనుగొనాలని ఆగుటద్వారా, తన సమయాన్నిస్తూ, తన శ్రద్ధను కనపరుస్తూ, యేసు ఆమెకు విలువ నిస్తున్నాడు, గౌరవాన్ని ఇస్తున్నాడు. అప్పటికే ఆమె ఆయన స్వస్థపరచే శక్తిని పొందుకుంది. గుర్తుంచుకోండి, యేసు లోకం దృష్టిలో ఒక ప్రాముఖ్యమైన వ్యక్తియొక్క చనిపోబోతున్న చిన్న కుమార్తెను రక్షించడానికి వెళ్ళే మార్గంలో ఉన్నాడు.

**47వ వచనంలో** ఆ స్త్రీ **ఏమి** చేసింది?

---

---

---

యేసు వెలివేయబడ్డ స్త్రీని ఒక గొప్ప విలువ గలిగిన వ్యక్తిగా, సర్వ శక్తిమంతుడైన దేవుని స్వరూపంలో సృష్టించబడినట్లుగా గుర్తించడమే కాకుండ, యేసునుండి పొందిన స్పర్శతో, మొత్తం సమాజం, శిష్యులు, యేసు సయితం, ఇప్పుడు ఈ స్త్రీ చెప్పేది వింటున్నారు.

ఆమెకు ఒక స్థానం ఉంది. ఆమెకు ఒక స్వరం ఉంది. ఆమె విలువ గలిగిన ఒక వ్యక్తి. ఆమె ప్రాముఖ్యమైనది.

**48వ వచనంలో** యేసు తన శిష్యులముందు, సమాజమంతటి ముందు, ఆమెను **ఏమని** పిలిచాడు?

---

యేసునుండి పొందే ఒక్క స్పర్శ పూర్తి ఆరోగ్యాన్నిస్తుంది - శారీరకంగా, మానసికంగా, ఆత్మీయంగా. ఆమెకు ఒక స్థానం, ఒక స్వరం, ఒక దేవుని బిడ్డగా పునరుద్ధరించబడ్డ ఒక గుర్తింపు ఉన్నాయి.

సమాజం తమను విలువ లేనివారుగాను, కొద్దిపాటి విలువ గలవారుగాను చూస్తుందని నమ్మేవారిని, మనం **ఏవిధంగా** సమాజం వారిని చాలా విలువ గలవారుగా చూస్తుందని నమ్మేలా బలపరచగలం?

1. ____________________
2. ____________________
3. ____________________
4. ____________________

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకున్న ముఖ్య విషయం **ఏమిటి**?

---

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

---

---

# సభ 14: సంబంధాలు - సమానత్వం

*'యేసులో సంబంధాలు సరిసమానంగా పునరుద్ధరించబడ్డాయని...అందుబాటులో ఉన్న, అందుబాటులో లేని...అన్ని సమాజాలలో సందేశం అత్యవసరం అని నేర్చుకున్నాను.' సదస్సు ప్రతినిధి*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

దేవుని ప్రేమను, స్వస్థపరచే శక్తిని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

మనం దేవుడు స్త్రీ-పురుషులను ఎలా సరిసమానంగా చూస్తాడనే విషయాన్ని గురించి కొన్ని విధానాలను ఆయన కథ, ఆయన నిజమైన ప్రేమ కథ అయిన బైబిలునుండి పరిశీలనగా చదువుకుందాం.

దేవుడు స్త్రీ-పురుషులను కూడ చేర్చి తన సృష్టిని గురించి **ఏమి** ప్రకటించాడు? **ఆదికాండం 1:31** చదవండి

---

దుష్టుడు పాడుచేసిన ఈ లోకంలో నివసిస్తూ, దేవుని రాజ్యంలోని సంబంధాలను అర్థం చేసుకోడానికి మనం ప్రారంభంలోకి వెళ్ళాలి. **ఆదికాండం 1:27-28** చదవండి

**ఎవరి** స్వరూపంలో దేవుడు పురుషున్ని సృష్టించాడు?

---

**ఎవరి** స్వరూపంలో దేవుడు స్త్రీని సృష్టించాడు?

---

దేవుడు **ఎవరిని** సమానంగా ఆశీర్వదించాడు?

---

**ఎవరికి** దేవుడు భూమి అంతటిమీద సమాన అధికారాన్ని (పాలించే హక్కును) ఇచ్చాడు?

---


**ఆదికాండం 2:18-20** చదవండి

దేవుడు ఈ వచనంలో పురుషునికి ఒక సాటియైన సహాయంగా స్త్రీని పేర్కొన్నాడు. అంటే, ప్రక్కనే ఉండే ఒకరు, ఒకే విధమైన శరీరంగల ఒకరు, అయినప్పటికీ భిన్నమైనవారని అర్థం. పురుషునితో సమానమైన ఒకరు, ఏ ఇద్దరు కలిసి ఒక్కరవగలరో అట్టివారు. దేవుని స్వరూపంలో సృష్టింపబడిన ఒక వ్యక్తిగా, పురుషున్ని సంపూర్ణం చేసేవారు.

దేవుని మాటయైన పాత నిబంధనలో, చాలాచోట్ల సహాయం అనే మాట దేవుడు మనిషికి పక్కనే ఉండటానికి సూచనగా ఉపయోగించబడింది. దేవుని మాటయైన కొత్త నిబంధనలో, దేవుని ఆత్మకు లేక సన్నిధికి గుర్తుగా యేసే సూచిస్తాడు.

దేవుడు స్త్రీ-పురుషులను సమానంగా చేశాడా లేక అసమానంగా చేశాడా?

సృష్టి అంతటిలో స్త్రీ-పురుషులు దేవుని పరిపూర్ణ సామర్థ్యాన్ని ప్రకటించే అద్భుత సృష్టి. ఒకరికి ఒకరు సమానంగా, ఒకరిని ఒకరు అభినందించుకోడానికి, ఒక సమానమైన సంబంధాన్ని దేవునితోను, తామిద్దరూ కలిగి ఉండడానికి పురుషుడు (పురుషుడు, స్త్రీ ఇద్దరు కూడ) దేవుని ఊపిరిని పొందాడు.



**మంచి కోసం నమూనా చేయబడ్డారు**

స్త్రీ-పురుషులు **మంచి కోసం నమూనా చేయబడ్డారు**...
సమానంగా-సమానంగా

ఇప్పటి ప్రపంచం పరిపూర్ణంగా ఉందా?

దేవుని పరిపూర్ణ ప్రపంచం మారి పోవడానికి ఏదో జరిగింది. జ్ఞాపకం చేసుకోండి, దేవుడు స్త్రీ-పురుషులకు దేవుని పరిపూర్ణ ప్రపంచాన్ని సంరక్షించే ఆధిక్యతతో పాటు, భూమి అంతటిమీద అధికారాన్ని ఇచ్చాడు. తనతో విజయవంతంగా జీవించడానికి ఆయన వారికి అన్నిటినీ ఇచ్చాడు.

దేవుడు మరణాన్ని లేదా జీవాన్ని కోరుకొనే, దేవుని జ్ఞానం మరియు జీవ వృక్షంలో పాలుపంపులు కోరుకొనే, లేదా దుష్టుని మోసం మరియు మంచి-చెడ్డల జ్ఞానాన్నిచ్చే చెట్టుతో పాలుపంపులు కోరుకొనే స్వాతంత్ర్యాన్నిచ్చి స్త్రీ-పురుషులను సృష్టించాడు.
దేవుడు మనుష్యునికి **దేన్ని** కోరుకొనే అవకాశాన్ని ఇచ్చాడు? **ఆదికాండం 2:8-9** మరియు **15-17** చదవండి

ఆదికాండంలోని మూడవ అధ్యాయం ముగింపుకు ముందు, మొదటి పురుషుడు మరియు మొదటి స్త్రీ దేవుని జ్ఞానం మరియు జీవ వృక్షంలో పాలుపంపులు కోరుకోక, దుష్టుని మోసం మరియు మంచి-చెడ్డల జ్ఞానాన్నిచ్చే చెట్టుతో పాలుపంపులు కోరుకున్నారు. స్త్రీ-పురుషులు చివరకు జీవించడానికి, ఫలించడానికి దారితీసే నమ్మకమైన సంబంధాన్ని, సన్నిహితతను, దేవుని జ్ఞానాన్ని పొందుకోటాన్ని కోరుకోక, చివరికి మరణానికి, నాశనానికి దారితీసే నమ్మికలేని సంబంధాన్ని, దూరాన్ని, దేవుని జ్ఞానాన్ని తిరస్కరించటాన్ని కోరుకున్నారు. స్త్రీ-పురుషులు మరణం మరియు చెడుతనం ఈ నిష్కళంక ప్రపంచంలోకి ప్రవేశించడానికి కారకులయ్యారు. **ఆదికాండం 3:1-7** మరియు **16-17** చదవండి

ఇప్పుడు స్త్రీ-పురుషుల మధ్య గల సంబంధం **ఎటువంటిది**, సమానమైందా లేక అసమానమైందా?

ప్రతి ఒక్కరు అదుపు, అధికారం కోసం పోరాడతారు. స్త్రీ పురుషున్ని అదుపులో ఉంచాలనే వాంఛ కలిగి ఉంటుంది, పురుషుడు స్త్రీని ఏలడానికి ప్రయత్నిస్తాడు.

**ఆదికాండం 4:7** చదవండి


ఈ సందర్భంగా **ఆదికాండం 3:16-17లో** ఉన్న విధంగా వాంఛ అంటే, వెనకాలే తిరుగుతూ, అదుపులో పెడుతూ, ఇష్టమొచ్చినట్లు మార్చేయడం. ఈ సందర్భంగా **ఆదికాండం 3:16-17లో** ఉన్న విధంగా ఏలడం అంటే, పైచేయిగా ఉండడం, హింసించడం.

దుష్టుడు మోసం చేసిన స్త్రీ ఇప్పుడు పురుషునికి **ఏమి** చెయ్యాలని కోరుతుంది?

___

దుష్టుడు పాడుచేసిన పురుషుడు ఇప్పుడు స్త్రీకి **ఏమి** చెయ్యాలని కోరుతాడు?


___



**దుష్టునిచేత పాడుచేయబడ్డారు**

స్త్రీ-పురుషులు **దుష్టునిచేత పాడుచేయబడ్డారు**...
అసమానంగా-అసమానంగా

కాని కథ అంతటితో ముగియదు. దేవుడు తన అత్యంత ప్రేమచేత, తన స్వంత సృష్టి దగ్గరకు రక్త మాంసాలు గల మనుష్యుడుగా కిందికి దిగి వచ్చాడు. సిలువలో మనుష్యుని దోషానికి ఫలితంగా ఈ లోకంలోకి ప్రవేశించిన సకల నాశనాన్ని, రోగాన్ని, మరణాన్ని, దుష్టత్వాన్ని తనమీద వేసుకున్నాడు, యేసు సకల నాశనాన్ని, రోగాన్ని, మరణాన్ని, దుష్టత్వాన్ని జయిస్తూ, తిరిగి బతికి, మనలను ఇంకా మేలైనదాని కోసం పునరుద్ధరించాడు.




**ఇంకా మేలైనదాని కోసం పునరుద్ధరించబడ్డారు**

స్త్రీ-పురుషులు **ఇంకా మేలైనదాని కోసం పునరుద్ధరించబడ్డారు**...
సమానంగా-సమానంగా

కాని కథ అంతటితో ముగియదు. దేవుడు తన అత్యంత ప్రేమచేత, దుష్టుని అబద్ధాలను ఖండించడానికి, సత్యాన్ని ఎరుగుటద్వారా మోసగించబడకుండ ఉండడానికి, దుష్టుడు పాడుచేసిన లోకంలో మన స్వకీయ ఆశలపై, దుష్టమైనదానిపై, దుష్టునిపైనే విజయం కలిగి జీవించడానికి మనకు తన శక్తిని, అధికారాన్ని ఇస్తాడు.

మనం అదుపులో ఉంచాలి, ఏలాలి అనే మన కోరికను వదలిపెట్టి, యేసు రక్తమాంసాలతో వచ్చి, చనిపోయి, తిరిగి లేచి, పైకి ఆరోహణమై మనకు ఇవ్వాలనుకున్న దానినంతటిని పొందుకొని, ఎప్పటికి దేవుని చిత్తానికి అప్పగించుకొంటే, లేక లొంగిపోతే, మనలోని పాత మనిషి చచ్చి, దుష్టుడు పాడుచేసిన లోకంలో ప్రస్తుతం మనం నిజంగా జీవిస్తాం.



**స్వస్థపరచడానికి పంపబడ్డారు**

దేవుడు తన అత్యంత ప్రేమచేత, యథాస్థితికి తీసుకొనివచ్చే, స్వస్థపరచే పని అనే తన ప్రణాళికలో మనకు ఒక పాత్రను కల్పిస్తాడు. 15 మరియు 16 సభల్లో దేవుని ప్రేమను గురించి, మనకు ఆయన తన స్వస్థపరచే పని అనే ప్రణాళికలో యిచ్చే పాత్రను గురించి, ఆయన కథయైన బైబిలునుండి పరిశీలనగా చదువుకుంటాం.

స్త్రీ-పురుషులు **స్వస్థపరచడానికి పంపబడ్డారు**...సమానంగా-సమానంగా

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకున్న ముఖ్య విషయం **ఏమిటి**?

___

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

___

___

# సభ 15: సంబంధాలు - శిష్యరికం

*మనం జీవిత యాత్రలో పయనిస్తుండగా, పరిస్థితి ఏదైనా, మనం ఎక్కడికి వెళ్లినా, సర్వశక్తిమంతుడు, ఎల్లవేళల హాజరుగా ఉండేవాడు మనతో ఉన్నాడు...సన్నిహితంగాను, వ్యక్తిగతంగాను.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

### ఆరాధన

దేవుడు మనతో ఉన్నాడని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

## బైబిలు పఠనం

ఈ ప్రయాణం ప్రారంభంలో, దేవున్ని మరియు ఆయనకు మీ పట్ల గల ప్రేమను తెలుసుకోవటం ద్వారా, ఆయన ఎవరో, ఆయన ఏమి చేశాడో, ఆయన ఏమి చేస్తాడో తెలుసుకోవటం ద్వారా శిష్యరికం మొదలౌతుందని మనం నేర్చుకున్నామని జ్ఞాపకం చేసుకోండి. ఆయనతో ఆయన వాక్యంలో, ఆయన సన్నిధిలో, ఆరాధనలో, ప్రార్థనలో, ఇతర విశ్వాసులతో సహవాసంలో సమయాన్ని గడపడం మనం దేవున్ని తెలుసుకోడానికి సహాయపడుతుంది.

మనలోను, ఇతరులలోను శిష్యరికం అనేది అనుదినం కొనసాగే ఒక క్రమం. ద్రాక్షావల్లి సంబంధాలను గురించిన సభలో మనం నేర్చుకున్న విధంగా, స్వభావంలో మార్పు మరియు మనలో ఎదుగుదల అనేది పరిశుద్ధాత్ముని కార్యం. దేవుడు తనను ప్రత్యక్షపరచుకోడానికి ఆయనకు మనమే అవసరం లేదు, కాని ఆయనకు మనయందున్న అత్యంత ప్రేమచేత మనలను తన ప్రణాళికలో భాగంగా ఉండడానికి ఎంచుకున్నాడు. దేవున్ని, ఆయన సత్యాన్ని, ప్రేమను, శక్తిని ఇతరులు తెలుసుకోవాలంటే, వాళ్లు మొదట ఆయనను గురించి తెలుసుకోవాలి.

మనం **ఎవరి** శిష్యులం?

---

**ఎవరు** శక్తి, అధికారాన్నంతటిని కలిగి యున్నారు? **మత్తయి 28:18-20** చదవండి

---

ఈ మూడు వచనాల్లో యేసు తన శిష్యులకు చేయమని చెప్పిన నాలుగు పనులు **ఏవి**?

1. వెళ్లండి
ఈ సందర్భంలో, వెళ్లండి అంటే, మనం జీవిత యాత్రలో పయనిస్తుండగా (మనం ఉన్న పరిస్థితి ఎలాంటిదైనా), మనం ఒక స్థలంనుండి మరొక స్థలానికి ప్రయాణం చేస్తుండగా (మనం ఉన్న ప్రాంతం ఏదైనప్పటికీ), ఆ పరిస్థితి మీద మరియు ప్రతి ప్రాంతం మీద శక్తిని, అధికారాన్నంతటిని యేసు కలిగి ఉన్నాడు అని అర్థం. ఆయనతో మన అనుదిన ప్రయాణంలో ప్రతి ఒక్కరం ఎక్కడ ఉన్నప్పటికీ, ఆయన మనలోని ప్రతి ఒక్కరితో సన్నిహితంగాను, స్వయంగాను తన ఆత్మతో ఒక్కొక్క శిష్యునిలోను ఉంటాడు.

2. బాప్తిస్మమిస్తూ

ఈ సందర్భంగా, బాప్తిస్మమిస్తూ అంటే, ఒకడు యేసుతోను, ఆయన పోలికతోను, ఆయన మరణ పునరుత్థానమునందు ఐక్యమగుటకు శుద్ధి చేయడానికి, పూర్తిగా ముంచడము, లేదా పలుమార్లు అద్దడము అని అర్థం. యేసును పొందడం అంటే, ఆయన పోలికను, ఆయన పరిశుద్ధాత్మున్ని, తండ్రిని పొందడం. ఆయనలో పూర్తిగా మునగడం అంటే, హృదయాన్ని మరియు మనస్సును అప్పగించుకొనడం ద్వారా, ఆయన శక్తిని, అధికారాన్ని పొందడం, మరియు ఆయన ఆత్మద్వారా ప్రస్తుత కాలంలోను, భవిష్యత్కాలంలోను శాశ్వతమైన, నిజమైన మార్పును పొందడం.

3. బోధిస్తూ


సమర్థవంతమైన బోధన అంటే, ఇతరులు యేసును గురించి తెలుసుకోడానికి, ఆయనతో వారికి గల సంబంధంలో ఎదగడానికి, ఇతరులకు ఉపదేశించడానికి అధికారమివ్వడం. బోధించడమంటే, మనకెంత తెలుసో ఇతరులకు చూపించడమో లేక మనం చెప్పేది సరి అని నిరూపించడమో కాదు. యేసుకు శిష్యులనుగా చేయటం అనే సందర్భంగా, బోధించడం అంటే, ప్రతి వర్గంలోని ఇతరులకు, పురుషులకు, స్త్రీలకు ఇద్దరికి (సరి సమానంగా), పెద్దలకు, పిల్లలకు (సరి సమానంగా) వారి పూర్తి విశ్వాసాన్ని దేవునికి సమర్పిస్తూ, ఆయనలో ఉదక స్నానము పొందడము అని బోధించడమే.

4. శిష్యులుగా చేయండి

ఈ సందర్భంగా, శిష్యులుగా చేయడమనేది ముఖ్యమైన పని. మనం వారికి బాప్తిస్మ మివ్వడంద్వారా (యేసును, ఆయన పోలికను, ఆయన ఆత్మను మరియు తండ్రిని పొందడానికి అధికారమిస్తూ), వారికి బోధిస్తూ (యేసును గూర్చి తెలుసుకోడానికి, ఆయనలో ఎదగడానికి అధికారమిస్తూ) శిష్యులుగా చేస్తాం.

యేసు శిష్యులుగా చేయడమనేది దేవుని ప్రణాళికను సంపూర్తి చేయడంలో ఆయన సంకల్పం (**ఎఫెసీయులకు 1:9-10**). శిష్యులుగా చేయడమనేది పరిశుద్ధాత్ముడు ఆయన శిష్యులలోను, వారి ద్వారాను జరిగించే కార్యం. దేవుడు ఆయన శిష్యులమైన మనకు ఆయన ప్రణాళికను వెల్లడి చేశాడు. ఆయనకు మన పట్ల ఉన్న గొప్ప ప్రేమనుబట్టి, మనకు ఒక్కొక్కరికి, ఆయన ప్రణాళికలో భాగాన్నిచ్చాడు.

మనం యేసును గూర్చి *నేర్చుకొంటూ*, మనం అనుదినం యేసుతో సంబంధం కలిగి ఆయనను గురించి మరి ఎక్కువగా స్వయంగా *తెలుసుకొంటూ*, జీవిత యాత్రలో మనతో పయనిస్తున్నవాళ్లను తెలిసికొని, యేసు తన్ను గురించి మనతో పంచుకొంటున్న విధంగా, మనం ఇతరులతో యేసును గూర్చి *పంచుకొంటూ*, యేసు మనకు ఉపచారం చేయడానికి అనుమతిస్తున్న విధంగా, మనం ఇతరులకు ఉపచారం చేయటంద్వారా యేసుకు *సేవ చేస్తుంటే*, ఆయన ఆత్మద్వారా, ఆయన నామంలో, దేవుని ప్రణాళిక సంపూర్తి చేయబడుతూ ఉంటుంది.




యేసు సాక్షియైన ప్రతి శిష్యుడు, పరిశుద్ధాత్మన్ని తనలో కలిగి ఉంటాడు. నీ సాక్ష్యం, నీలో ఉన్న మార్పు చెందించగల క్రీస్తు శక్తినిబట్టి, నీవు ఎటువంటి వ్యక్తిగా ఉండడానికి దేవుడు నిన్ను సృష్టించాడో ఆ విధంగా ఉండడమే. ప్రతి శిష్యుడు, యేసు సాక్షి అనే ఒక సాక్ష్యాన్ని కలిగి ఉంటాడు.

## సాక్ష్యం

యేసు శిష్యుడివి కాకమునుపు నీవు **ఎటువంటి** వ్యక్తిగా ఉన్నావు?

నీకు మరియు నీలో యేసు కలిగించిన వ్యత్యాసాన్ని చూపిస్తూ, యేసు శిష్యుడివిగా నీవు **ఎటువంటి** వ్యక్తిగా ఉన్నావు?

యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని విశ్వసించి, యేసు శిష్యుడిని కావాలి అని నీవు నిశ్చయించుకున్నప్పుడు, నీ జీవితం **ఎటువంటి** పరిస్థితిలో ఉంది?

యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని విశ్వసించి, యేసు శిష్యుడిని అవడానికి నిన్ను తెచ్చిన అతి ప్రాముఖ్యమైన విషయం **ఏది**?

ప్రస్తుతం నీ జీవితంలో అతి ప్రాముఖ్యమైన తేడా **ఏది**?

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

# సభ 16: సంబంధాలు - దేవుని రాజ్యం

*మనం ఎవరిని ఆరాధిస్తున్నామో వారి రూపంలోకి మారుతాం.*

## ప్రారంభ ప్రార్థన

సభను ప్రార్థనతో ప్రారంభించండి.

## ఆరాధన

యేసు రాజై ఉన్నాడని తెలిపే రెండు లేక మూడు ఆరాధన పాటలను పాడండి.

మనం కలిసి చేస్తున్న ఈ ప్రయాణం ప్రారంభంలో, దేవుడు తనను, పరలోకంలో, భూమి మీద ఉన్న వాటినన్నిటిని, క్రీస్తు యేసులో ఒక్కటి చేయాలనే తన ప్రణాళికను మనకు ప్రత్యక్షపరచాలని కోరుతాడని నేర్చుకున్నామని జ్ఞాపకం చేసుకోండి. యేసు దేవుని రాజ్య పరిపాలకుడు.

## పద పరిశీలన

*రాజ్యం* అంటే రాజ్యాన్ని, దాని పరిపాలన, అధికారం కింద వచ్చే ప్రాంగణాలను లేక పరిసరాలను రెండిటినీ పరిపాలించే హక్కు లేక అధికారం, లేక శక్తి అని అర్థం.

*దేవుడు* అంటే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడుగా మనం ఎరిగియున్న సర్వాధికారం గల దేవుడు.

*దేవుని రాజ్యం* అంటే పరలోకాన్ని, భూలోకాన్ని పరిపాలించే యేసు హక్కు లేక అధికారం, లేక శక్తి. యేసు, దేవుని రాజ్య పరిపాలకుడు. *ఆత్మ ద్వారా పుట్టటం* అనే 10వ సభలో, దేవుని రాజ్యంలో ప్రవేశించాలంటే, తప్పక మనం ఆ రాజును పొందియుండాలి. ఆయన స్వస్థ పరచే పనిలో యేసు క్రీస్తు సందేశం, సేవ, ఆయన శిష్యుల పాత్రను అర్థం చేసుకోవడానికి దేవుని రాజ్య స్వరూపం చాలా ప్రాముఖ్యమైంది.

## బైబిలు పఠనం

**లూకా 4:43** మరియు **అపొస్తలుల కార్యాలు 1:1-4** చదవండి

దేవుని రాజ్యాన్ని గురించి యేసు బోధించి, నేర్పించాడు, దేవుని రాజ్యం అంటే దేవుని రాజ్య పరిపాలకుడే అని ప్రత్యక్షంగా నిరూపించాడు.

యేసు తాను రక్తమాంసాలతో రావడంద్వారా **ఏమి** నెరవేరుతూ ఉందని చెప్పాడు? **లూకా 4:18-19** చదవండి

1. ________________________________________
2. ________________________________________
3. ________________________________________
4. ________________________________________
5. ________________________________________
6. ________________________________________

దుష్టుడు పాడుచేసిన లోకంలోకి, యేసు క్రీస్తులో దేవుని రాజ్యం భూమి మీదికి వచ్చింది.

యేసు యోహానుతో, దేవుని రాజ్యం/పరలోక రాజ్యం భూమి మీదికి వచ్చింది అనడానికి **ఏవి** నిదర్శనం అని చెప్పాడు? **మత్తయి 11:3-5** చదవండి

1. ________________________________________

2. ________________________________________

3. ________________________________________

4. ________________________________________

5. ________________________________________

6. ________________________________________

ఎప్పుడు గుడ్డివారు చూస్తారో, కుంటివారు నడుస్తారో, చెవిటివారు వింటారో, ఆ రోజును గురించి పాత నిబంధనలో చాలా ప్రవచనాలున్నాయి. ఇది కేవలం ఆత్మీయ స్వస్థతను గూర్చినది కాదు. దేవుని రాజ్యం అంటే, పూర్తి స్వస్థత: ఆత్మీయ, శారీరక, మానసికమైనదని యేసు ప్రత్యక్షపరచాడు. సంపూర్ణ స్వస్థత, సమాధానం.

దుష్టుడు పాడుచేసిన (దుష్టుడి ప్రభావం మరియు ఏలాలి, అదుపులో ఉంచుకోవాలి అనే మనుష్యుని కోరిక కింద ఉన్నటువంటి) లోకంలోకి, బంధింపబడినవారిని విడిపించడానికి, విరిగిన మనస్సు గలవారిని స్వస్థపరచడానికి, దేవుని రాజ్యం వచ్చేసిందని ప్రకటించడానికి దేవుడు యేసును పంపాడు. ఎవరైతే యేసు తానేయైన రక్తమాంసాల బలియాగాన్ని నమ్మి, అంగీకరిస్తారో, వారు ఎప్పటెప్పటికి తప్పించబడ్డారు. చావు రాజ్యంనుండి తప్పించబడి, జీవ రాజ్యంలోకి తిరిగి తీసుకురాబడ్డారు.

**మత్తయి 19:13-15 (మార్కు 10:13-16, లూకా 18:15-17** కూడా) చదవండి

యేసు చిన్న పిల్లలను ఎలా చూస్తాడనేదాన్ని గురించి మనం **ఏమి** నేర్చుకుంటాం?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

పెద్దలతో పోలిస్తే, చిన్న పిల్లలను యేసు **ఎలా** చూస్తున్నాడు, సమానంగానా లేక అసమానంగానా?

## సమూహ చర్చ

దేవుని రాజ్యం ఎలా ఉంటుందని మీరు నమ్ముతున్నారో గుంపుగా చర్చించండి. జవాబులను రాయండి.

1. ______
2. ______
3. ______
4. ______
5. ______
6. ______
7. ______

దేవుని రాజ్యం యేసులో ప్రత్యక్షపరచబడింది.

యేసు, తన ఆత్మద్వారా, తన శక్తి, అధికారంతో, దుష్టుడు పాడుచేసిన లోకంలో మనం దేవుని రాజ్యంలో నివసించడానికి, తండ్రియైన దేవుని మహిమ కోసం, రానున్న ఆయన రాజ్యంలో భాగంగా ఉండడానికి మనకు అప్పగించాడు.

మనం దేవున్ని గురించి, ఆయన ప్రేమను గురించి మరి ఎక్కువగా తెలుసుకొనే కొద్దీ, ఆయనతో ఆయన వాక్యంలో, ఆయన సన్నిధిలో, ఆరాధనలో, ప్రార్థనలో, ఇతర విశ్వాసులతో సహవాసంలో సమయాన్ని గడుపుతూ, యేసునుండి పొందుకొంటూ, దుష్టుడు పాడుచేసిన లోకంలో ఆయన నిండైన విజయంలో నివసిస్తూ, ఆయన గొప్ప ప్రేమను గురించి సాక్ష్యమిస్తూ శిష్యులనుగా చేస్తూ, ప్రస్తుత కాలంలో ఇక్కడ భూమిమీద మనం దేవుని రాజ్యంలో నివసిస్తాం.

ఈ సభలో దేవున్ని గురించి మీరు తెలుసుకున్న ముఖ్య విషయం **ఏమిటి**?

______

నీ ఆచరణాత్మక స్పందన/ప్రార్థన **ఏమిటి**?

______

## ప్రార్థన

**ఎఫెసీయులకు 3:14-21** *ఈ కారణాన నేను తండ్రి ముందు మోకరిల్లుచున్నాను. కనుక భూలోకంలో, పరలోకంలో ఉన్న విశ్వాసులందరు ఆయన పేరులో ఒకే కుటుంబముగా జీవిస్తున్నారు. ఆయన తన అనంతమైన మహిమతో పరిశుద్ధాత్ముడి ద్వారా శక్తినిచ్చి ఆత్మీయంగా బలపరచాలని వేడుకొంటున్నాను. అప్పుడు క్రీస్తు, మీలో విశ్వాసం ఉండటం వల్ల మీ హృదయాల్లో నివసిస్తాడు. మీ వేర్లు ప్రేమలో నాటుక పోయేటట్లు చేయమనీ, మీ పునాదులు ప్రేమలో ఉండేటట్లు చేయమనీ ప్రార్థిస్తున్నాను. అప్పుడు మీరు పవిత్రులతో సహా క్రీస్తు ప్రేమ ఎంత అనంతమైనదో, ఎంత లోతైనదో అర్థం చేసుకోకలుగుతారు. జ్ఞానాన్ని మించిన క్రీస్తు ప్రేమను మీరు తెలుసుకోవాలని దేవునిలో ఉన్న పరిపూర్ణత మీలో కలగాలని నా ప్రార్థన.*

*దేవుడు మనమడిగిన దానికన్నా, ఊహించిన దానికన్నా ఎక్కువే యివ్వగలడు. ఇది మనలో పని చేస్తున్న ఆయన శక్తి ద్వారా సంభవిస్తోంది. సంఘంలో యేసు క్రీస్తు ద్వారా దేవునికి చిరకాలం శాశ్వతమైన మహిమ కలుగుగాక! ఆమేన్.* (ERV)

| విలువ లేని | కొద్దిపాటి విలువ | గొప్ప విలువ |
| --- | --- | --- |
| | | |